

# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక

22ND ANNIVERSARY



శనివారం 22-08-2026 పేజీలు : 08 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 134 రూ॥ 6.00




# కట్టా ఇంట వైభవంగా వరలక్ష్మీ వ్రతం



శ్రావణమాసం సందర్భంగా ప్రజలు ఎంతో భక్తి శ్రద్దలతో జరుపుకునే అత్యంత విశిష్టమైన వరలక్ష్మి వ్రతం నేటిధాత్రి ఎడిటర్ కట్టా రాఘవేంద్ర రావు ఇంట ఎంతో వైభవం గా నిర్వహించారు.

ఉదయం నుంచే ఇంటిని ఎంతో అందంగా ముస్తాబు చేశారు. వరలక్ష్మి అమ్మ వారిని ఎంతో అందంగా రక రకాల పువ్వులతో అలంకరించారు. కట్టా రాఘవేంద్ర రావు దంపతులు నిర్వహించిన వరలక్ష్మి వ్రతం లో కుటుంబ సభ్యులు, బంధువులు, శ్రేయోభిలాషులు, నేటిధాత్రి సిబ్బంది పాల్గొన్నారు. వరలక్ష్మి దేవి వ్రతం పూర్తి అయిన తర్వాత విచ్చేసిన మహిళలకు వాయినాలు అందించారు. ఈ వ్రత పూజా కార్యక్రమం లో నేటిధాత్రి డిజిటల్ డైరెక్టర్ కట్టా శివ సుబ్రహ్మణ్యం, ధాత్రి గ్రూప్ చైర్ పర్సన్ కట్టా ఫణి ధాత్రి పాల్గొన్నారు.

## నేటిధాత్రి ఎడిటర్, ధాత్రి గ్రూప్స్ సీఈవో కట్టా రాఘవేందర్ రావ్ గారి ఇంట్లో వైభవంగా వరలక్ష్మీ దేవి వ్రతం
















నిష్పక్షపాత కర్తవ్య నిర్వహణం

22nd ANNIVERSARY

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

శనివారం 22-08-2026 పేజీలు : 08 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 134 రూ॥ 6.00


# గత పది ఏండ్ల అవినీతిపై జరిపిన విజిలెన్స్ రిపోర్ట్స్ పై రోజుకో కథనం














# వందల విజిలెన్స్ రిపోర్ట్‌లు.. గుట్టలు గుట్టలుగా బుట్ట ధాఖలు!




## గత పదేళ్లలో జరిగిన అక్రమాలపై నిగ్గు తేల్చని దర్యాప్తులు!

- విచిత్రమేమిటంటే ఆరోపణలు ఎదుర్కొన్న వాళే విజిలెన్స్ అధికారులు!
- రిజిస్ట్రేషన్ శాఖలో అక్రమాలు చేసేది, చేయించేది వాళ్లే?
- విజిలెన్స్ అధికారులుగా వచ్చి లెక్కలు చూసేది వాళ్లే!

## "నేటిధాత్రి" కొన్ని వందల కథనాలు రాసింది






## మైనింగ్ పేరు చెప్పి ఇసుకాసురులు రెచ్చిపోయారు!

## గ్రానైట్ తవ్వకాలలో లెక్కలేనంత అక్రమాలు జరిగాయి

## వైద్య ఆరోగ్య శాఖలో జరిగిన అవినీతి అంతా ఇంతా కాదు

- ఆ ఫైల్‌ను తమ టేబుల్ మీద పెట్టుకునేది వాళ్లే!
- దొంగ చేతికి తాళమివ్వడమంటే ఇదే!
- ఏ ఒక్కరికి కూడా శిక్షపడిన దాఖలాలు లేవు
- గత ప్రభుత్వ హయాంలో అనేక శాఖలలో విచ్చలవిడి అక్రమాలు
- ఆరోపణలు వచ్చినప్పుడు దర్యాప్తులు!
- తూతూ మంత్రంగా తనిఖీలు!
- కొంత కాలం హడావుడీ కార్యక్రమాలు!
- ఏదో జరుగుతోందన్నట్లు ప్రకటనలు.
- లెక్కలు తేల్చినట్లు రిపోర్టులు!
- బుట్ట దాఖలు చేసి అక్రమార్కులకు అండదండలు.
- ఇలా పదేళ్లలో వందల ఎంక్వైరీలు జరిగాయి!
- వారికి అధికారులు వంత పాడారు!
- ఎంక్వైరీలు వేసి ఎంతో మందిని దోషులుగా తేల్చారు!
- చర్యలు తీసుకోవడం వదిలేశారు.. పైగా ప్రమోషన్లు కూడా ఇచ్చారు.
- గత ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదు.
- ఇప్పటికీ మించిపోలేదు..
- ప్రభుత్వాన్ని మోసం చేసిన వారి నుంచి కక్కిస్తే చాలు




## ప్రభుత్వానికి వందల కోట్ల ఆదాయం సమకూరుతుంది

08 లో




# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

22ND ANNIVERSARY

శనివారం 22-08-2026 పేజీలు : 08 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 134 రూ॥ 6.00




## తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన రద్దు



హైదరాబాద్, నేటిధాత్రి:

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన రద్దైంది. ప్రస్తుతం ఆయన లండన్ పర్యటనలో ఉన్నారు. యూకే నుంచి అమెరికా వెళ్లాల్సిన ఆయన.. అక్కడకు వెళ్లకుండానే పర్యటనను రద్దు చేసుకుని తిరిగి హైదరాబాద్ చేరుకోనున్నట్లు తెలుస్తోంది. ఈనెల 19 నుంచి 30 వరకు పదిరోజుల పాటు విదేశాల్లో సీఎం పర్యటించాల్సి ఉంది. విదేశీ పర్యటనలో భాగంగా బ్రిటన్‌తో పాటు అమెరికాలో ఉన్న ప్రముఖ యూనివర్సిటీలను సందర్శించి విద్యా విధానం, స్కిల్ డెవలప్‌మెంట్ విషయంలో ఆయా దేశాలు ఎలాంటి విధానాలను అవలంభిస్తున్నాయనే దానిపై ముఖ్యమంత్రి అధ్యయనం చేయాల్సి ఉంది. పలు అంతర్జాతీయ యూనివర్సిటీలను సందర్శించే విధంగా షెడ్యూల్‌ను ఖరారు చేశారు.

ప్రస్తుతం లండన్‌లో ఉన్న సీఎం.. అక్కడ ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ, లండన్ బిజినెస్ స్కూల్‌ను సందర్శించాల్సి ఉంది. 23 వరకు లండన్‌లో పర్యటించనున్న సీఎం.. అక్కడి నుంచి అమెరికాలోని బోస్టన్‌కు వెళ్లాల్సి ఉంది. ఈనెల 29 వరకు అమెరికాలో పర్యటించి.. తిరిగి 30న హైదరాబాద్‌కు తిరిగి రావాల్సి ఉంది. అయితే, విదేశీ పర్యటనలకు వెళ్తున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతుల కోసం సీఎంవో అధికారులు దరఖాస్తు చేశారు. యూకే పర్యటనకు అనుమతి లభించినప్పటికీ, అమెరికా పర్యటనకు అనుమతి లభించకపోవడంతోనే సీఎం రేవంత్ పర్యటనను రద్దు చేసుకున్నట్లు సమాచారం.

# రేవంత్, కేటీఆర్‌ల చుట్టూ తెలంగాణ రాజకీయాలు

## అమృత్ టెండర్లు వర్సెస్ ఫార్ములా ఈ రేస్





## ఢీ అంటే ఢీ అంటున్న ఇద్దరు నేతలు









హైదరాబాద&, నేటిధాత్రి:

తెలంగాణ రాజకీయ క్షేత్రం ఇప్పుడు ఇద్దరు నేతల చుట్టూ తిరుగుతోంది. ఒకరు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మరొకరు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. గత కొన్ని రోజులుగా వీరిద్దరి మధ్య సాగుతున్న ఆధిపత్య పోరు కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, కోర్టులు, కేంద్ర దర్యాప్తు సంస్థల వరకు చేరింది. బీఆర్ఎస్ ఎత్తుకున్న అమృత్ టెండర్ల' అస్త్రానికి.. కాంగ్రెస్ 'ఫార్ములా–ఈ రేస్' కేసుతో చెక్ పెట్టాలని చూస్తోంది. గతంలో కేవలం రాష్ట్ర స్థాయికే పరిమితమైన కాంగ్రెస్–బీఆర్ఎస్ యుద్ధం ఇప్పుడు జాతీయ స్థాయికి చేరింది. కేటీఆర్ ఢిల్లీ ప్రెస్ క్లబ్‌ను వాడుకోవడం ద్వారా కాంగ్రెస్ హైకమాండ్‌తో పాటు దేశ ప్రజలకు రేవంత్ సర్కార్‌పై తప్పుడు సంకేతాలు పంపాలని చూస్తున్నారు. ఒకవైపు రేవంత్ రెడ్డి సర్కార్ రుణమాఫీ, ప్రజాపాలన వంటి అంశాలపై ప్రజల్లోకి వెళ్తుండగా, బీఆర్ఎస్ ఈ భారీ స్కామ్ ఆరోపణల ద్వారా ప్రభుత్వ ఇమేజ్‌ను డ్యామేజ్ చేయాలని గట్టిగా ప్రయత్నిస్తోంది. బీఆర్ఎస్ కేవలం కేంద్ర మంత్రికి ఫిర్యాదు చేయడంతోనే ఆగడం లేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని 'ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్' (ఆదాయం ఇచ్చే పదవి) నిబంధనల కింద ఇరికించి, ఆయనపై అనర్హత వేటు వేయడమే లక్ష్యంగా బీఆర్ఎస్ అడుగులు వేస్తోంది. ఈ మొత్తం ఎపిసోడ్‌లో కేంద్రంలోని బీజేపీ వైఖరి అత్యంత కీలకం కానుంది. ఒకవేళ కేంద్రం అమఅత్ టెండర్లపై విచారణకు ఆదేశిస్తే రేవంత్ రెడ్డి డిఫెన్స్‌లో పడతారు, లేదంటే గవర్నర్ ద్వారా కాంగ్రెస్ సర్కార్ కేటీఆర్ ఫార్ములా–ఈ కేసును మరింత వేగవంతం చేస్తున్నది. అధికార పక్షం అవినీతిని నిరూపించి సీఎం సీటును ఊపాలని ప్రతిపక్షం.. పాత కేసుల ఉచ్చుతో ప్రతిపక్ష నేత నోరు నొక్కాలని అధికార పక్షం చూస్తున్నాయి. రాబోయే రోజుల్లో న్యాయ స్థానాల తీర్పులు, కేంద్ర సంస్థల విచారణల ఆధారంగా ఈ ఇద్దరు నేతలలో ఎవరి రాజకీయ భవిష్యత్తు ఎలా మారుతుందనేది తేలనుంది. ప్రస్తుతం మాత్రం ఈ 'అమఅత్ ఃఫార్ములా' రాజకీయం తెలంగాణలో పీక్స్‌కు చేరింది.

- అమఅత్ పై కేంద్రం విచారణకు ఆదేశిస్తే రేవంత్‌కు ఇబ్బంది
- ఫార్ములా ఈ రేస్‌లో శిక్ష పడితే కేటీఆర్‌కు నష్టం
- బీజేపీ నేతల వ్యూహాత్మక వైఖరి
- ఈ రాజకీయ పోరులో లాభం బీజేపీకే
- కేటీఆర్‌ను ఇరికిస్తే, కాంగ్రెస్‌లో రేవంత్‌కు తిరుగుండదు
- రేవంత్‌ను ఇరికిస్తే ప్రభుత్వ మనుగడకే ముప్పు
- కాంగ్రెస్–బీఆర్ ఎస్‌ల మధ్య చావోరేవో అనే రీతిలో రాజకీయ రగడ
- రానున్న ఎన్నికలపై ప్రభావం
- అందుకనే మైండ్‌గేమ్ ఆడుతున్న ఇద్దరు నేతలు
- ఈ పోరు ప్రయోజనాన్ని కొట్టేయాలని చూస్తున్న బీజేపీ





### బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్

రాష్ట్రంలో కేంద్ర నిధులతో సాగుతున్న రూ. 8,888 కోట్ల అమఅత్ 2.0 టెండర్ల వ్యవహారంలో బీఆర్ఎస్ అత్యంత వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బావమరిది సఅజన్ రెడ్డి కంపెనీకి రూ. 1,137 కోట్ల కాంట్రాక్టు దక్కిందన్న పాయింట్‌ను కేటీఆర్ గట్టిగా పట్టుకున్నారు. దీన్నికేవలం ఒక సాధారణ అవినీతి ఆరోపణగా కాకుండా, 'ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్' (ఆదాయం ఇచ్చే పదవి) అనే రాజ్యాంగ నిబంధన చుట్టూ తిప్పుతున్నారు. గతంలో జార్ఖండ్ మాజీ సీఎం హేమంత్ సోరెన్ మైనింగ్ లీజు వ్యవహారంలో ఇలాంటి చిక్కుల్లోనే పడ్డ విషయాన్ని కేటీఆర్ ఉదహరిస్తున్నారు. రేవంత్ రెడ్డిపై నేరుగా అనర్హత వేటు వేయించడమే లక్ష్యంగా, ఢిల్లీ వేదికగా కేంద్ర మంత్రులకు ఫిర్యాదులు చేస్తూ జాతీయ స్థాయిలో కాంగ్రెస్ ఇమేజ్‌ను డ్యామేజ్ చేసే వ్యూహాన్ని బీఆర్ఎస్ అమలు చేస్తోంది.

బీఆర్ఎస్ చేస్తున్న దాడికి కాంగ్రెస్ ప్రభుత్వం ఏమాత్రం డిఫెన్స్‌లో పడకుండా, అంతకంటే వేగంగా కౌంటర్ ఎటాక్ ప్రారంభించింది. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్‌లో జరిగిన 'ఫార్ములా–ఈ రేస్' నిధుల మళ్లింపు కేసును తెరపైకి తెచ్చింది. ఎలాంటి ముందస్తు ఆర్థిక,న్యాయ శాఖల అనుమతులు లేకుండా, కేవలం అప్పటి ఐటీ మంత్రి కేటీఆర్ ఒత్తిడితోనే హెచ్‌ఎండీఏ నుంచి రూ. 55 కోట్లు లండన్ సంస్థకు వెళ్లాయని కాంగ్రెస్ బలంగా వాదిస్తోంది. ఈ కేసులో ఏసీబీ ఇప్పటికే కేటీఆర్‌ను ప్రధాన నిందితుడిగా (ఎ1) చేర్చడం, ఆయన కోర్టుకు హాజరై బాండ్ సమర్పించాల్సి రావడం కాంగ్రెస్ ప్రభుత్వానికి పెద్ద ఆయుధంగా మారింది. "తనకు జైలు గండం ముంచుకొస్తోందనే భయంతోనే కేటీఆర్ ఢిల్లీ వెళ్లి అక్రమ టెండర్ల డ్రామాలు ఆడుతున్నారు" అని కాంగ్రెస్ శ్రేణులు ఎదురుదాడి చేస్తున్నాయి.

ఈ 'అమఅత్ వర్సెస్ ఫార్ములా–ఈ' కురుక్షేత్రంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎలాంటి పాత్ర పోషిస్తుందనేది అత్యంత ఆసక్తికరంగా మారింది. ఒకవేళ కేంద్ర పట్టణాభివఅద్ధి శాఖ కేటీఆర్ ఇచ్చిన ఆధారాలను పరిగణనలోకి తీసుకుని అమఅత్ టెండర్లపై సీబీఐ విచారణకు ఆదేశిస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీవ్ర ఇరకాటంలో పడుతుంది. మరోవైపు, రాష్ట్ర గవర్నర్ ద్వారా కేటీఆర్ పై ఉన్న ఫార్ములా–ఈ కేసు విచారణను వేగవంతం చేసేందుకు కాంగ్రెస్ సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇప్పిస్తే కేటీఆర్ ఇబ్బందుల్లో పడతారు.

### ఢిల్లీ వేదికగా రేవంత్‌పై దాడి

రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపడుతున్న అమృత్ 2.0 పథకం టెండర్లలో దాదాపు రూ. 8,888 కోట్ల మేర భారీ అవినీతి మరియు అధికార దుర్వినియోగం జరిగిందంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేరుగా ఢిల్లీ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వంపై దండయాత్ర ప్రారంభించారు. బీఆర్ఎస్ ఎంపీల బృందంతో కలిసి ఢిల్లీ వెళ్లిన ఆయన, కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌ను కలిసి ఆధారాలతో సహా ఫిర్యాదు చేయడం తెలంగాణ రాజకీయాల్లో పెను దుమారం రేపుతోంది.

ఈ కుంభకోణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేరుగా ప్రమేయం కలిగి ఉన్నారని కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. కేవలం రూ. 2 కోట్ల లాభాల్లో ఉన్న 'శోధా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్'అనే నామమాత్రపు కంపెనీకి ఏకంగా రూ. 1,137 కోట్ల విలువైన భారీ కాంట్రాక్ట్‌ను కట్టబెట్టారని ఆయన ధ్వజమెత్తారు. ఈ శోధా కంపెనీ మరెవరిదో కాదు.. సీఎం రేవంత్ రెడ్డి స్వయానా బావమరిది అయిన సూదిని సఅజన్ రెడ్డిదేనని కేటీఆర్ ఆధారాలను బయటపెట్టారు. అర్హత లేని కంపెనీకి టెండర్ దక్కేలా నిబంధనలను తుంగలో తొక్కారని, అర్హత గల 'ఇండియన్ హ్యూమ్ పైప్' కంపెనీని ముందంజలో ఉంచి, అందులో 80 శాతం పనిని సఅజన్ రెడ్డి కంపెనీకి సబ్–కాంట్రాక్ట్ ఇచ్చేలా తెరవెనుక ఒత్తిడి తెచ్చారని కేటీఆర్ ఆరోపించారు.రాజ్యాంగంలోని ఆర్టికల్ 191(1) ప్రకారం.. ప్రజాప్రతినిధులు లేదా వారి కుటుంబ సభ్యులు ప్రభుత్వ కాంట్రాక్టుల ద్వారా లబ్ధి పొందడం 'ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్' (ఆదాయం ఇచ్చే పదవి) కిందకు వస్తుందని, ఇది తీవ్రమైన నేరమని కేటీఆర్ స్పష్టం చేశారు. గతంలో జార్ఖండ్ మాజీ సీఎం హేమంత్ సోరెన్ ఎదుర్కొన్న కేసును ఉదాహరిస్తూ.. ఈ నిబంధనల ఉల్లంఘన కింద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనర్హత వేటు వేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు నిష్పాక్షిక విచారణ జరిపి టెండర్లను తక్షణమే రద్దు చేయాలని కేంద్ర మంత్రి ఖట్టర్‌కు ఇచ్చిన వినతిపత్రంలో కోరారు.

### కాంగ్రెస్ కౌంటర్ వ్యూహం

కేటీఆర్ తనపై దాడి పెంచిన నేపథ్యంలో, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఊరకే కూర్చునేలా లేదు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అవినీతి ఆరోపణలపై విచారణలను కాంగ్రెస్ మరింత వేగవంతం చేయనుంది. ముఖ్యంగా ఫార్ములా–ఈ రేస్ నిధుల మళ్లింపు కేసు, కాళేశ్వరం ప్రాజెక్టు అక్రమాలు, మరియు ఫోన్ ట్యాపింగ్ కేసులలో కేటీఆర్ మరియు బీఆర్ఎస్ అగ్రనేతలను చట్టపరంగా ఇరుకున పెట్టేందుకు కాంగ్రెస్ తన వ్యూహాలకు పదును పెడుతోంది. గవర్నర్ నుంచి కేటీఆర్‌పై విచారణకు అనుమతి రావడం వంటి పరిణామాలు జరిగితే రాజకీయాలు మరింత హీటెక్కుతాయి. ఇక బీఆర్ఎస్ ఆరోపణలను కాంగ్రెస్ శ్రేణులు తీవ్రంగా ఖండిస్తున్నాయి. రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఈ వ్యవహారంపై స్పందిస్తూ.. కేటీఆర్ ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన 'ఫార్ములా–ఈ రేస్' అక్రమాలపై కేటీఆర్‌పై ఎఫ్‌ఐఆర్ నమోదు చేసేందుకు గవర్నర్ అనుమతి దాదాపు ఖరారైందని, ఆ కేసుల నుంచి తప్పించుకోవడానికే కేటీఆర్ ఢిల్లీ పెద్దల శరణు కోరడానికి వెళ్లారని కాంగ్రెస్ ఎదురుదాడికి దిగింది. అమఅత్ టెండర్ల అంశం కేవలం ఒక సాకు మాత్రమేనని, ఢిల్లీలో బీజేపీ అగ్రనేతలతో లోపాయికారీ ఒప్పందాల కోసమే బీఆర్ఎస్ ఈ డ్రామాలు ఆడుతోందని కాంగ్రెస్ నేతలు విమర్శిస్తున్నారు.

### ఖట్టర్ స్పందనే కీలకం

కేటీఆర్ ఇచ్చిన ఫిర్యాదుపై కేంద్ర పట్టణాభివఅద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ ఎలాంటి చర్యలు తీసుకుంటారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈ టెండర్లపై సిబిఐ లేదా ఇడి వంటి కేంద్ర సంస్థలతో ప్రాథమిక విచారణకు ఆదేశిస్తే, అది రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పెద్ద తలనొప్పిగా మారుతుంది. ఒకవేళ కేంద్రం స్పందించకపోతే, 'బీజేపీ–కాంగ్రెస్ భాయ్ భాయ్' అంటూ బీఆర్ఎస్ కొత్త ప్రచారాన్ని ఎత్తుకుంటుంది.మొత్తానికి, రాబోయే రోజుల్లో ప్రతి అసెంబ్లీ సమావేశాల్లోనూ, ప్రజా క్షేత్రంలోనూ ఈ 'అమృత్ టెండర్ల అంశం మరియు కౌంటర్ కేసుల రాజకీయం ప్రధాన అజెండాగా మారడం ఖాయం.

### అమృత్–2.0 టెండర్ల వివాదం

కేంద్ర ప్రభుత్వం నిధులతో మున్సిపాలిటీల్లో మౌలిక వసతుల కల్పన కోసం చేపట్టే ఈ ప్రాజెక్టు పేరే అమృత్ –2.0! రాష్ట్ర మున్సిపల్ శాఖ పరిధిలో కేంద్ర నిధులతో చేపడుతున్న అమఅత్ 2.0 పథకం టెండర్లలో దాదాపు 8,888 కోట్ల మేర భారీ అవకతవకలు జరిగాయని బీఆర్ఎస్ ఆరోపించింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మొదటి మూడు నెలల్లోనే ఈ స్కామ్‌కు తెరలేపారని కేటీఆర్ ప్రెస్ మీట్లలో ఆధారాలను బయటపెట్టారు.ఈ వివాదంలో ప్రధానంగా వినబడుతున్న పేరు 'శోధా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్' . ఈ కంపెనీ సీఎం రేవంత్ రెడ్డి స్వయానా బావమరిది అయిన సూదినీ సఅజన్ రెడ్డిది. కేవలం ?2 కోట్ల వార్షిక లాభాల్లో ఉన్న ఈ శోధా కంపెనీకి ఎలాంటి సాంకేతిక, ఆర్థిక అర్హతలు లేకపోయినా ఏకంగా ?1,137 కోట్ల విలువైన భారీ కాంట్రాక్ట్‌ను కట్టబెట్టారని కేటీఆర్ ఆరోపించారు. పబ్లిక్ లిస్టెడ్ కంపెనీ అయిన 'ఇండియన్ హ్యూమ్ పైప్' కంపెనీని ముందు పెట్టి, ఆ కంపెనీపై ఒత్తిడి తెచ్చి శోధా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో జాయింట్ వెంచర్ చేసుకునేలా చేశారని కథనాలు పేర్కొన్నాయి. ఇందులో ఇండియన్ హ్యూమ్ పైప్‌కు కేవలం 20% వాటా ఇస్తూ, అసలు అర్హత లేని సఅజన్ రెడ్డి కంపెనీకి 80% పనిని సబ్–కాంట్రాక్ట్ రూపంలో అప్పగించారని విమర్శలు వచ్చాయి. మున్సిపల్ శాఖకు మంత్రిగా కూడా ఉన్న సీఎం రేవంత్ రెడ్డి, తన శాఖ పరిధిలోని కాంట్రాక్టులను తన బంధువులకే ఇచ్చుకోవడం రాజ్యాంగంలోని 191(1) అధికరణ కింద 'ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్' కిందకు వస్తుందని, కాబట్టి సీఎం రేవంత్ రెడ్డిపై అనర్హత వేటు వేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. గతంలో జార్ఖండ్ మాజీ సీఎం హేమంత్ సోరెన్ మైనింగ్ లీజు కేసును ఇందుకు ఉదాహరణగా చూపిస్తున్నారు. కేంద్ర నిధులతో జరిగే ప్రాజెక్ట్ కాబట్టి తక్షణమే టెండర్లను రద్దు చేసి, సీబీఐ లేదా కేంద్ర విజిలెన్స్ కమిషన్‌తో పూర్తి విచారణ జరిపించాలని కోరారు. మొత్తానికి, కేంద్ర ప్రభుత్వ నిధుల కేటాయింపులు, బంధుప్రీతి ఆరోపణలు మరియు సీఎం పదవి అర్హత అనే అంశాల చుట్టూ తిరుగుతున్న ఈ 'అమృత్ టెండర్ల వ్యవహారం ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో అతిపెద్ద వివాదంగా మారింది.

### పార్ములా ఈ–రేస్ వివాదం

గత ప్రభుత్వంలో ఐటీ, పురపాలక శాఖ మంత్రిగా ఉన్న కేటీఆర్, ఆర్థిక శాఖ, క్యాబినెట్ లేదా కనీసం లీగల్ డిపార్ట్‌మెంట్ ముందస్తు అనుమతులు లేకుండానే... హెచ్‌ఎండీఏ నిధుల నుంచి సుమారు ?55 కోట్లను లండన్ ఆధారిత సంస్థకు నిబంధనలకు విరుద్ధంగా బదిలీ చేయించారనేది కాంగ్రెస్ మరియు ఏసీబీ ప్రధాన ఆరోపణ. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న సమయంలో కూడా ఈ నిధుల బదిలీ ప్రక్రియ జరగడం తీవ్ర కలకలం రేపింది. ఈ వ్యవహారంపై సుదీర్ఘ దర్యాప్తు జరిపిన అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) ఇప్పటికే కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేయగా, అందులో కేటీఆర్‌ను ప్రధాన నిందితుడిగా (ఎ1) చేర్చింది. ఈ కేసుకు సంబంధించి ఇటీవలే (జూలై 31న) నాంపల్లి ఏసీబీ ప్రత్యేక కోర్టు ఎదుట కేటీఆర్ స్వయంగా హాజరై ?1 లక్ష వ్యక్తిగత బాండ్ సమర్పించాల్సి వచ్చింది. ఈ కేసు తదుపరి విచారణ ఆగస్టు 25కు వాయిదా పడింది. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఢిల్లీ వేదికగా కేటీఆర్‌కు సవాల్ విసిరారు. తనపై అమృత్ టెండర్ల పేరిట బురద జల్లే ముందు, ఫార్ములా–ఈ కేసులో గవర్నర్ విచారణ అనుమతులు, కోర్టు నోటీసుల నుంచి ఎలా తప్పించుకోవాలో కేటీఆర్ చూసుకోవాలని ఎద్దేవా చేశారు. "సొంత కుటుంబ దోపిడీపై చర్చను పక్కదారి పట్టించేందుకే కేటీఆర్ ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు" అని కాంగ్రెస్ నేతలు కౌంటర్ ఇస్తున్నారు.

### బీజేపీ వ్యూహాత్మక వైఖరి

కేంద్ర ప్రభుత్వ నిధులతో ముడిపడి ఉన్న వ్యవహారం కావడంతో ఈ వివాదంపై స్పందించిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి సవాల్ విసురుతూ కేంద్ర విజిలెన్స్ కమిషన్ దర్యాప్తుకు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ టెండర్ల కేటాయింపుల్లో ఎలాంటి అవకతవకలు, బంధుప్రీతి జరగలేదని భావిస్తే.. తక్షణమే కేంద్రానికి లేఖ రాసి సీవీసీ విచారణకు కోరాలని ఆయన డిమాండ్ చేశారు. నిష్పాక్షిక దర్యాప్తు ద్వారానే టెండర్లలో నిబంధనల ఉల్లంఘన జరిగిందా లేదా అనేది వాస్తవాలు ప్రజల ముందుకు వస్తాయని బీజేపీ స్పష్టం చేసింది.ఈ టెండర్ల అంశాన్ని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తమ రాజకీయ స్వార్థం కోసం వాడుకుంటున్నాయని బీజేపీ ఆరోపించింది.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనూ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనూ అమఅత్ కాంట్రాక్టుల కేటాయింపుల్లో అక్రమాలు జరిగాయని, ఇప్పుడు ఇరు పార్టీలు ఒకరి తప్పులను మరొకరు కప్పిపుచ్చుకోవడానికి 'వీధి పోరాటాలు' చేస్తున్నాయని ఎద్దేవా చేశారు. అమఅత్ అనేది కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకం. కాబట్టి కేంద్రం నుంచి వచ్చే ప్రజల సొమ్మును దుర్వినియోగం చేసినా, కేటాయింపుల్లో నిబంధనలు ఉల్లంఘించినా ఊరుకునేది లేదని రాష్ట్ర బీజేపీ అగ్రనాయకత్వం హెచ్చరించింది.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఢిల్లీకి వెళ్లి కేంద్ర పట్టణాభివఅద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో.. కేంద్ర మంత్రిత్వ శాఖ ఈ ఆరోపణలను పరిశీలిస్తుందని రాష్ట్ర నేతలు పేర్కొన్నారు. ఒకవైపు కేంద్ర ప్రభుత్వాన్ని, బీజేపీని తీవ్రంగా దూషిస్తూ.. మరోవైపు తమ రాజకీయ ప్రయోజనాల కోసం ఢిల్లీ వెళ్లి బీజేపీ కేంద్ర మంత్రులకు బీఆర్ఎస్ నేతలు లేఖలు ఇస్తుండటాన్ని బీజేపీ నేతలు ఆక్షేపించారు.కేటీఆర్ చేస్తున్న ఆరోపణలపై లీగల్ ఆధారాలు ఉంటే రాష్ట్రంలో ఉన్న కేంద్ర దర్యాప్తు సంస్థలకు ఇవ్వవచ్చని సూచించారు. మొత్తంమీద చెప్పాలంటే బీజేపీ ఈ వివాదంలో చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తోంది. కాంగ్రెస్‌ను అవినీతి విషయంలో కట్టడి చేస్తూనే, బీఆర్ఎస్ గత అక్రమాలను గుర్తు చేస్తోంది. తద్వారా రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒకటేనని, తెలంగాణకు బీజేపీయే ప్రత్యామ్నాయం అనే రాజకీయ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఈ టెండర్ల రచ్చను వాడుకుంటోంది.

### బీజేపీకే లాభం

తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం నడుస్తున్న 'అమఅత్' టెండర్ల వివాదం వర్సెస్ 'ఫార్ములా–ఈ' కేసుల కురుక్షేత్రం కేవలం ఒకరిపై ఒకరు చేసుకుంటున్న ఆరోపణలు మాత్రమే కావు. ఇది రాబోయే ఎన్నికలను, రాష్ట్ర రాజకీయ ముఖచిత్రాన్ని శాసించే వ్యూహాత్మక మైండ్ గేమ్. ఈ మొత్తం వ్యవహారంలో అత్యధికంగా లాభపడేది బీజేపీయే. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒకరి అవినీతిని ఒకరు వీధికి తెచ్చుకుంటుండటంతో, "ఈ రెండు పార్టీలు అవినీతిమయమే.. తెలంగాణకు బీజేపీ మాత్రమే ప్రత్యామ్నాయం" అని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి బీజేపీకి అస్త్రం దొరికింది.కేంద్ర నిధుల (అమృత్ పథకం) దుర్వినియోగంపై కేంద్ర విజిలెన్స్ కమిషన్ విచారణ డిమాండ్ చేయడం ద్వారా బీజేపీ ఒకవైపు కాంగ్రెస్‌ను డిఫెన్స్‌లో పడేస్తూ, మరోవైపు తాము అవినీతికి వ్యతిరేకంగా పోరాడుతున్నట్లు మైలేజ్ పొందుతోంది. ఒకవేళ ఫార్ములా–ఈ కేసులో కేటీఆర్‌ను ఏసీబీ కోర్టు చట్టపరంగా ఇరికించగలిగితే, రేవంత్ రెడ్డి కాంగ్రెస్ శ్రేణుల్లో హీరోగా మారతారు. గత ప్రభుత్వంపై తాను అనుకున్న విధంగా 'యాక్షన్' తీసుకున్నాననే క్రెడిట్ ఆయనకు దక్కుతుంది, ఇది పార్టీలో ఆయన పట్టును మరింత పెంచుతుంది. ఈ పోరులో బీఆర్ఎస్ పార్టీ మరియు వ్యక్తిగతంగా కేటీఆర్ ఎక్కువ రిస్క్ ఎదుర్కొంటున్నారు. అమఅత్ టెండర్లపై కేటీఆర్ చేస్తున్నవన్నీ రాజకీయ ఆరోపణల స్థాయిలోనే ఉన్నాయి. కానీ, ఫార్ములా–ఈ రేస్ నిధుల మళ్లింపు కేసులో కేటీఆర్ ఇప్పటికే ఏసీబీ ఛార్జ్‌షీట్‌లో ఎ–1 నిందితుడిగా చేర్చబడ్డారు. కోర్టులు అరెస్ట్ రక్షణను తిరస్కరించిన నేపథ్యంలో, ఈ కేసు లీగల్‌గా ముదిరితే కేటీఆర్ జైలుకు వెళ్లాల్సిన పరిస్థితి రావచ్చు. ఇది పార్టీ ఇమేజ్‌ను, శ్రేణుల నైతిక స్థైర్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తుంది. అమృత్ స్కామ్‌ను బయటపెట్టడం ద్వారా తాము సమర్థవంతమైన ప్రతిపక్షంగా ప్రజల్లో గుర్తింపు తెచ్చుకుంటున్నారు. ఫార్ములా–ఈ కేసులో కోర్టుల చుట్టూ తిరగాల్సి రావడం, చట్టపరమైన ఉచ్చు బిగుసుకోవడం ఆయనకు మైనస్ పాయింట్‌గా వుంది. ఇక రేవంత్‌రెడ్డి కేటీఆర్‌పై పాత కేసుల అస్త్రంతో విరుచుకుపడుతూ, ప్రతిపక్షం నోరు నొక్కే వ్యూహంలో సక్సెస్ అవుతున్నారు. ఇదే సమయంలో 'బంధుప్రీతి' ఆరోపణలు ఎదుర్కోవడం వల్ల ప్రభుత్వ పారదర్శకతపై మచ్చ పడుతోంది.రూ. 8,888 కోట్ల భారీ ప్రాజెక్టులో సీఎం బంధువుల కంపెనీకి లబ్ధి చేకూరిందనే ఆరోపణలు, జాతీయ మీడియాలో సైతం హైలైట్ అవ్వడం వల్ల కాంగ్రెస్ 'ప్రజా పాలన' ఇమేజ్‌కు కొంత డ్యామేజ్ జరుగుతుంది. ఒకవేళ కేంద్రం నిజంగానే విచారణకు ఆదేశిస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వం డిఫెన్స్‌లో పడక తప్పదు. ప్రస్తుతానికి రాజకీయ ప్రచారాల పరంగా ఇరు పార్టీలు సమానంగా తలపడుతున్నప్పటికీ, లీగల్ పరిణామాల పరంగా చూస్తే బీఆర్ఎస్ (కేటీఆర్) ఎక్కువ నష్టపోయే ప్రమాదంలో ఉంది. ఎందుకంటే ఆరోపణల కంటే కోర్టు కేసుల తీవ్రత ఎక్కువ. అయితే, ఈ ఇద్దరి కొట్లాటను క్యాష్ చేసుకుంటూ నిశ్శబ్దంగా ప్రజల్లో ఓటు బ్యాంకును పెంచుకుంటున్న బీజేపీ ఈ రాజకీయ కురుక్షేత్రంలో అసలైన ప్రయోజనం పొందనుందనడంలో ఎంతమాత్రం సందేహం లేదు.


# నేటిధాత్రి
22ND ANNIVERSARY
తెలుగు వార్త పత్రిక


శనివారం 22-08-2026 పేజీలు : 08 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 134 రూ॥ 6.00





- **Two Leaders Locked in a Fierce Face-off**
- **A Central Probe into AMRUT Could Spell Trouble for Revanth**
- **Adverse Consequences for KTR if Penalized Over the Formula-E Race**
- **Strategic Stance of BJP Leaders**
- **BJP Stands to Gain from This Political Clash**
- **Cornering KTR Would Cement Revanth's Unchallenged Position Within Congress**
- **Implicating Revanth Could Threaten the Government's Very Survival**
- **A High-Stakes Political Battle Between Congress and BRS**
- **Impact on Upcoming Elections**




- **Both Leaders Engaged in a 'Mind Game'**
- **BJP Aiming to Capitalize on This Conflict**

**Hyderabad , NetiDhathri :**

The political landscape of Telangana currently revolves around two key figures: Chief Minister Revanth Reddy and BRS Working President KTR. The battle for supremacy between them, which has been unfolding over the past few days, has escalated beyond mere verbal exchanges to involve the courts and central investigative agencies. Congress is attempting to counter the BRS's 'AMRUT tenders' offensive by leveraging the 'Formula-E race' case. What was once a conflict confined to the state level has now escalated to the national stage. By utilizing the Delhi Press Club, KTR is attempting to send negative signals about the Revanth government to both the Congress high command and the general public. While the Revanth Reddy administration is actively engaging with the public on issues like loan waivers and 'Praja Palana' (people-centric governance), the BRS is making a concerted effort to tarnish the government's image through allegations of a massive scam. The BRS is not stopping at merely lodging a complaint with a Union Minister; it is strategizing to disqualify Chief Minister Revanth Reddy by invoking 'Office of Profit' regulations. The stance of the BJP-led central government will be pivotal in this entire episode. If the Centre orders an inquiry into the AMRUT tenders, Revanth Reddy will be forced onto the defensive; conversely, the Congress government is accelerating the probe into KTR's Formula-E case via the Governor. The opposition aims to unseat the CM by proving corruption within the ruling party, while the ruling party seeks to silence the opposition leader by entangling him in old cases. The political futures of both leaders will ultimately be determined by upcoming court verdicts and investigations by central agencies. For now, however, this 'AMRUT vs. Formula-E' political battle has reached a fever pitch in Telangana.

### BRS vs. Congress

The BRS is making highly strategic moves regarding the ¹ 8,888-crore AMRUT 2.0 tenders—funded by the Centre—currently underway in the state. KTR has strongly seized upon the fact that a contract worth ¹ 1,137 crore was awarded to a company owned by Srujan Reddy, the brother-in-law of Chief Minister Revanth Reddy. Rather than treating this merely as a standard corruption allegation, he is framing the issue around the constitutional provision regarding an "Office of Profit." KTR cites the precedent of former Jharkhand CM Hemant Soren, who faced similar legal trouble over a mining lease issue. Aiming to secure Revanth Reddy's disqualification, the BRS is executing a strategy to damage the Congress party's image at the national level by lodging complaints with Union Ministers in Delhi.

Instead of going on the defensive against the BRS's onslaught, the Congress government launched a counter-attack with even greater speed. It brought to the fore the issue of fund diversion related to the "Formula-E race" held in Hyderabad during the previous KCR administration. Congress strongly contends that ¹ 55 crore was transferred from the HMDA to a London-based firm solely due to pressure from the then IT Minister KTR, without obtaining the necessary prior clearances from the Finance and Legal departments. The fact that the ACB has already named KTR as the prime accused (A1) in this case—compelling him to appear in court and submit a bond—has become a potent weapon for the Congress government. Congress cadres are launching a counter-offensive, alleging that KTR is staging a drama regarding the "illegal tenders" in Delhi out of fear that a jail term is looming over him. The role the BJP government at the Centre will play in this 'AMRUT vs. Formula-E' battle has become a subject of intense interest. If the Union Ministry of Urban Development considers the evidence provided by KTR and orders a CBI inquiry into the AMRUT tenders, the Revanth Reddy government would find itself in a tight spot. Conversely, if the Congress government secures a green signal—through the State Governor—to fast-track the investigation into the Formula-E case against him, KTR would face serious trouble.

### Attack on Revanth from Delhi

BRS Working President KTR has launched a scathing attack on the Congress government from Delhi, alleging massive corruption and abuse of power—amounting to approximately ¹ 8,888 crore—in tenders for the 'AMRUT 2.0' scheme, which is being implemented in the state using Central government funds. His visit to Delhi alongside a team of BRS MPs, where he met Union Minister for Urban Development Manohar Lal Khattar to submit a formal complaint backed by evidence, has sparked a major political storm in Telangana.

KTR made sensational allegations that Chief Minister Revanth Reddy is directly involved in this scandal. He lashed out at the government for awarding a massive contract worth ¹ 1,137 crore to 'Shodha Infrastructure Limited,' a company with a nominal profit of just ¹ 2 crore. KTR revealed evidence showing that this company belongs to none other than Sudini Srujan Reddy—Chief Minister Revanth Reddy's own brother-in-law. KTR alleged that rules were flouted to ensure an ineligible company secured the tender; he claimed that pressure was exerted behind the scenes to position the eligible 'Indian Hume Pipe' company as the lead contractor while arranging for 80% of the work to be sub-contracted to Srujan Reddy's company. KTR clarified that under Article 191(1) of the Constitution, public representatives or their family members benefiting from government contracts falls under the category of holding an 'Office of Profit,' which constitutes a serious offense. Citing the case previously faced by former Jharkhand Chief Minister Hemant Soren, he demanded that Chief Minister Revanth Reddy be disqualified for violating these provisions. In a representation submitted to Union Minister Khattar, he urged for an impartial inquiry and the immediate cancellation of the tenders.

### Congress's Counter-Strategy

With KTR intensifying his attacks, the Congress government is not sitting idly by. Congress plans to accelerate investigations into corruption allegations dating back to the BRS regime. Specifically, the party is sharpening its strategy to legally corner KTR and top BRS leaders regarding the Formula-E race fund diversion case, irregularities in the Kaleshwaram project, and the phone-tapping scandal. Political tensions are likely to escalate further if developments such as the Governor granting permission to investigate KTR materialize. Meanwhile, Congress ranks are vehemently refuting the BRS allegations. Responding to the issue, State Revenue Minister Ponguleti Srinivasa Reddy stated that there is no truth to KTR's claims. Congress has launched a counter-offensive, alleging that the Governor's approval to register an FIR against KTR for the Formula-E race irregularities is all but certain, and that KTR visited Delhi to seek refuge with BJP bigwigs in a bid to evade these cases. Congress leaders criticize the BRS for staging this drama—claiming the 'Amrut' tenders issue is merely a pretext—to facilitate a secret pact with top BJP leadership in Delhi.

### Khattar's Response is Crucial

It remains to be seen what action Union Minister for Urban Development Manohar Lal Khattar will take regarding the complaint lodged by KTR. If the BJP government at the Centre orders a preliminary inquiry into these tenders by central agencies like the CBI or ED, it would spell major trouble for the Revanth Reddy government. Conversely, if the Centre fails to respond, the BRS is likely to launch a new campaign alleging a "BJP-Congress nexus." All in all, the issue of 'AMRUT' tenders and the politics surrounding counter-cases are certain to dominate the agenda in upcoming Assembly sessions and the public discourse.

### AMRUT-2.0 Tender Controversy

AMRUT-2.0 is the project undertaken to create infrastructure in municipalities using Central Government funds. The BRS has alleged massive irregularities—amounting to approximately ¹ 8,888 crore—in the tenders for the AMRUT-2.0 scheme, which is being implemented by the State Municipal Administration Department with Central funding. KTR revealed evidence during press conferences, claiming that this scam was set in motion within the first three months of the Congress party coming to power. The name featuring prominently in this controversy is 'Shodha Infrastructure Limited.' This company belongs to Sudini Srujan Reddy, the brother-in-law of Chief Minister Revanth Reddy. KTR alleged that a massive contract worth ¹ 1,137 crore was awarded to Shodha Infrastructure—a company with an annual profit of only ¹ 2 crore—despite it lacking the necessary technical and financial qualifications. Reports indicate that the public-listed company 'Indian Hume Pipe' was used as a front; pressure was allegedly exerted on them to form a joint venture with Shodha Infrastructure. Criticism has arisen over the fact that while Indian Hume Pipe was given only a 20% stake, 80% of the work was sub-contracted to Srujan Reddy's company, which lacked the actual qualifications. KTR demanded the disqualification of CM Revanth Reddy, arguing that awarding contracts under his own Municipal Administration portfolio to his relatives constitutes holding an "Office of Profit" under Article 191(1) of the Constitution. He cited the case of former Jharkhand CM Hemant Soren regarding mining leases as a precedent. Since the project involves central funds, KTR urged for the immediate cancellation of the tenders and a comprehensive inquiry by the CBI or the Central Vigilance Commission. Overall, the 'AMRUT' tender issue—revolving around central fund allocations, allegations of nepotism, and the eligibility to hold the CM's office—has emerged as a major controversy in Telangana politics.

### Formula E-Race Controversy

The primary allegation leveled by the Congress party and the Anti-Corruption Bureau (ACB) is that KTR—who served as the Minister for IT and Municipal Administration in the previous government—transferred approximately ¹ 55 crore from HMDA funds to a London-based firm in violation of regulations, without obtaining prior approval from the Finance Department, the Cabinet, or even the Legal Department. The fact that this fund transfer occurred while the election code of conduct was in force caused a significant uproar. Following an extensive investigation into the matter, the ACB has filed a charge sheet in court, naming KTR as the prime accused (A1). In connection with this case, KTR recently (on July 31) had to personally appear before the Nampally ACB Special Court and submit a personal bond of ¹ 1 lakh. The next hearing for the case has been adjourned to August 25. Chief Minister Revanth Reddy himself challenged KTR from Delhi, taunting him to figure out how to evade the Governor's sanction for prosecution and court notices regarding the Formula-E case before attempting to smear his reputation over the 'Amrut' tenders. Congress leaders are countering by alleging that KTR is making frequent trips to Delhi merely to divert attention from the looting committed by his own family.

### BJP's Strategic Stance

As the issue involves Central Government funds, Union Minister of State for Home Affairs Bandi Sanjay Kumar responded to the controversy by challenging the state Congress government and demanding a probe by the Central Vigilance Commission (CVC). He demanded that if the Congress government believes there were no irregularities or nepotism in the tender allocations, it should immediately write to the Centre requesting a CVC inquiry. The BJP asserted that only an impartial investigation would bring the facts regarding any potential violation of tender norms before the public. The party accused both Congress and BRS of exploiting the tender issue for their own political gain. It ridiculed both parties, alleging that irregularities in the allocation of AMRUT contracts occurred under both the previous BRS regime and the current Congress administration, and that they are now engaging in "street fights" merely to cover up each other's wrongdoings. Noting that AMRUT is a prestigious Central Government scheme, the state BJP leadership warned that any misuse of public funds provided by the Centre or violation of allocation norms would not be tolerated. State BJP leaders also noted that the Union Ministry would examine the allegations, particularly in light of BRS Working President KTR's visit to Delhi to lodge a complaint with Union Minister for Urban Development Manohar Lal Khattar. BJP leaders have criticized BRS leaders for simultaneously vilifying the Central Government and the BJP while visiting Delhi to submit letters to Union Ministers for their own political gain. They suggested that if KTR possesses legal evidence regarding his allegations, he should submit it to the central investigative agencies operating within the state. Overall, the BJP is handling this controversy with great caution; while keeping the Congress in check regarding corruption, it is also highlighting the past irregularities of the BRS. It is leveraging this tender-related uproar to convey a political message to the public: that the Congress and BRS are essentially the same, and that the BJP is the only true alternative for Telangana.

### Advantage BJP

The ongoing political battle in Telangana—centered on the 'AMRUT' tender controversy and the 'Formula-E' cases—is not merely a matter of mutual accusations; it is a strategic mind game that will shape the upcoming elections and the state's political landscape. The BJP stands to gain the most from this entire affair. As the Congress and BRS expose each other's corruption, the BJP has found a potent weapon to convince the public that both parties are riddled with corruption and that only the BJP offers a viable alternative for Telangana. By demanding a Central Vigilance Commission inquiry into the alleged misuse of central funds (under the AMRUT scheme), the BJP is simultaneously putting the Congress on the defensive and gaining political mileage by positioning itself as a champion against corruption. If the ACB court successfully implicates KTR in the Formula-E case, Revanth Reddy will emerge as a hero within Congress ranks. He would gain credit for taking the desired action against the previous government, thereby strengthening his grip on the party. In this confrontation, the BRS party—and KTR personally—face significant risks. While KTR's claims regarding the AMRUT tenders remain merely at the level of political allegations, he has already been named as Accused No. 1 (A-1) in the ACB charge sheet concerning the diversion of Formula-E race funds. With courts denying protection from arrest, a legal escalation of the case could lead to KTR's imprisonment. Such an outcome would severely damage the party's image and the morale of its cadres. By exposing the AMRUT scam, they are establishing themselves in the public eye as an effective opposition. Conversely, the need to navigate court proceedings and the tightening legal noose in the Formula-E case serve as significant setbacks for KTR. Meanwhile, Revanth Reddy is successfully employing the strategy of targeting KTR with old cases to silence the opposition. At the same time, however, allegations of nepotism are casting a shadow over the government's transparency. Allegations that a company owned by the Chief Minister's relatives benefited from a massive ¹ 8,888-crore project—and the fact that this issue has been highlighted even in national media—are damaging the Congress party's "Praja Palana" (people's governance) image. Should the Centre actually order an inquiry, the Revanth Reddy government would inevitably be forced onto the defensive. While both parties are currently locked in an equal battle regarding political campaigning, the BRS (specifically KTR) faces a greater risk of suffering damage in terms of legal repercussions, as the gravity of court cases outweighs that of mere allegations. However, there is no doubt that the BJP stands to gain the most from this political "Kurukshetra" (epic battle), as it quietly expands its vote bank among the public while capitalizing on the conflict between the other two parties.

# కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్‌ల చుట్టూ







- వీటి అమలుకోసం బీఆర్ ఎస్ ఆందోళన
- హైకోర్టు స్టేపై ప్రభుత్వం కౌంటర్ అఫిడవిట్ ఎందుకు దాఖలు చేయలేదు: కేటీఆర్
- ఏదోవిధంగా ఈ పథకాలకు మంగళం పాడటమే ప్రభుత్వ ఉద్దేశం: బీఆర్ ఎస్
- పథకాన్ని రద్దు చేయబోమంటున్న కాంగ్రెస్
- ఆర్థిక భారంగా మారిన తులం బంగారం
- భారం తగ్గించుకోవడానికి ప్రభుత్వ యత్నాలు
- ద్విముఖ వ్యూహం అనుసరిస్తున్న బీజేపీ
- సెప్టెంబర్ అసెంబ్లీ సమావేశాల్లో బిల్లు పెట్టే అవకాశం
- చట్టం చేయకపోవడం బీఆర్ ఎస్ తప్పు: కాంగ్రెస్ ఎదురుదాడి
- అసెంబ్లీలో ప్రవేశపెడితే ఆమోదం ఖాయం
- సంక్షేమం ప్రభుత్వ భిక్ష కాదు, పేదవాడి హక్కుగా వుండాలి

హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల అమలు నిలిచిపోవడంపై కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ ఎస్) రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు పిలుపునిచ్చిం ది. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై తెలంగాణ హైకోర్టు తాత్కాలిక స్టే విధించింది. ఈ కేసులో కోర్టు నాలుగు సార్లు గడువు పొడిగించినప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయడంలో విఫలమైందని బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఈ స్టే వచ్చిందని ఆయన మండిపడ్డారు. కోర్టు తీర్పును సాకుగా చూపి, పేద మహిళలకు ఎంతో ఆసరాగా నిలిచే ఈ పథకాలను పూర్తిగా రద్దు చేయడానికి ప్రభుత్వం కుట్ర పన్నుతోందని బీఆర్ ఎస్ ఆరోపిస్తోంది. ఎన్నికల సమయంలో కళ్యాణ లక్ష్మి ఆర్థిక సా యంతో పాటు తులం (10 గ్రాములు) బంగారం ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, ఇప్పుడుఆ హామీ నుంచి తప్పించుకోవడానికే పథకాన్ని అటకెక్కించాలని చూస్తోందని కేటీఆర్ విమర్శిం చారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వేలాది మంది పేద కుటుంబాలు చెక్కుల కోసం నెలల తరబడి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా నిధులు విడుదల చేయడం లేదని బీఆర్ ఎస్ నేత ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. పెండింగ్ అప్లికేషన్లను వెంటనే క్లియర్ చేయాలనిడిమాండ్ చేశారు. తెలంగాణలోని అన్ని నియోజకవర్గ కేంద్రాలు, మండల ప్రధాన కార్యాలయాలవద్ద బీఆర్ ఎస్ శ్రేణులు ధర్నాలు, నిరసన ప్రదర్శనలు చేపట్టాయి. హైదరాబాద్ ట్యాంక్ బండ్‌వద్ద బీఆర్ ఎస్ మహిళా విభాగం వినూత్నంగా నిరసన తెలిపింది. 'అహ నా పెళ్లంట' సినిమా లోని కోడి సీన్ ఫొటోలను ప్రదర్శిస్తూ, కాంగ్రెస్ ఇచ్చిన తులం బంగారం హామీని ఎద్దేవా చేశా రు. ప్రతి గ్రామంలో, వార్డులో కాంగ్రెస్ నాయకులను కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ నిధులపై నిలదీయాలని క్యాడర్‌కు పిలుపునిచ్చారు.

## కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయని ప్రభుత్వం

తెలంగాణలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల అమలుపై హైకోర్టు మధ్యంతర స్టే విధించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సకాలంలో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయకపోవడమే ప్రధాన కారణం. ఈ విషయంలో ప్రభుత్వం వెనుకంజ వేయడం లేదా ఆలస్యం చేయడం వెనుక ఉన్న కారణాలపై రాజకీయ వర్గాల్లో, లీగల్ సర్కిల్స్‌లో భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ పథకాలను గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం కేవలం ఎనిమిది ప్రభుత్వ ఉత్తర్వుల ద్వారా ప్రవేశపె ట్టింది తప్ప, అసెంబ్లీలో ఎలాంటి ప్రత్యేక చట్టం లేదా తీర్మానం చేయలేదు. బడ్జెట్ నిధుల వినియోగానికి సంబంధించి రాజ్యాంగ నిబంధనలు (202, 204, 266 అధికరణలు) ఉల్లంఘించారంటూ అడ్వకేట్ విజయ్ గోపాల్ హైకోర్టులో పిల్ వేశారు. ఈ సాంకేతిక మరియు న్యాయపరమైన చిక్కులకు బలమైన సమాధానం సిద్ధం చేసుకోవడానికి ప్రభుత్వ న్యాయవాదులకు మరింత సమయం పట్టి ఉ ండవచ్చని భావిస్తున్నారు.




## బీఆర్‌ఎస్ ఆరోపణలు

ప్రతిపక్ష బీఆర్‌ఎస్ పార్టీ, ముఖ్యంగా వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ ఆలస్యం వెనుక కాంగ్రెస్ ప్రభుత్వానికి స్పష్టమైన వ్యూహం ఉందని ఆరోపిస్తున్నారు. ఎన్నికల హామీ ప్రకారం కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు ?1,00,116 తో పాటు తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ చెప్పింది. ఇప్పుడు ఆ అదనపు భారాన్ని భరించలేక, కోర్టు స్టేను సాకుగా చూపి పథకాన్ని అటకెక్కించేందుకే ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా కౌంటర్ దాఖలు చేయకుండా కాలయాపన చేసిందని బీఆర్‌ఎస్ ఆరోపిస్తోంది. మాజీ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ఈ ప్రతిష్టాత్మక సంక్షేమ పథకాల ప్రాధాన్యతను తగ్గించడానికే రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ వంటి నేతలు ఆరోపించారు. తెలంగాణలో ఇప్పటికే అమలవుతున్న ఉచిత బస్సు ప్రయాణం,మహాలక్ష్మి వంటి పథకాల వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై తీవ్ర ఒత్తిడి ఉందని, ఈ ఉచిత పథకాల భారంపై హైకోర్టు కూడా గతంలో ఆందోళన వ్యక్తం చేసిందని నివేదికలు చెప్తున్నాయి. నిధుల కొరత వల్ల కూడా చెల్లింపుల ప్రక్రియను తాత్కాలికంగా ఆపడానికి ఈ కోర్టు స్టే ఒక కారణంగామారి ఉండవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. కోర్టులో ప్రభుత్వ కౌంటర్ దాఖలు చేయడానికి మరింత సమయం కోరడంతో, జస్టిస్ ఎన్.వి. శ్రవణ్ కుమార్ ధర్మాసనం ఈ పథకాల కింద లబ్ధిదారులకు నిధుల పంపిణీని నిలిపివేయాలని ఆదేశిస్తూ, తదుపరి విచారణను సెప్టెంబర్ 9, 2026కు వాయిదా వేసింది. ప్రభుత్వం వచ్చే విచారణ లోపు బలమైన కౌంటర్ దాఖలు చేసి పథకాలను కాపాడుకోవాలని బీఆర్‌ఎస్ డిమాండ్ చేస్తోంది.




కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై హైకోర్టు స్టే మరియు కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై భారతీయ జనతా పార్టీ తనదైన శైలిలో స్పందించింది. ఈ విషయంలో బీజేపీ అటు కాంగ్రెస్ ప్ర భుత్వంపై, ఇటు ప్రతిపక్ష బీఆర్‌ఎస్ పార్టీపై ద్వంద్వ వ్యూహంతో విమర్శలు గుప్పిస్తోంది. కోర్టులో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని బీజేపీనేతలు ఆరోపించారు. ప్రభుత్వ లీగల్ టీమ్ నిర్లక్ష్యం వల్లే పేద ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఇచ్చే సాయ నిలిచిపోయిందని మండిపడ్డారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన "తులం బంగారం" హా మీని నెరవేర్చలేక, ఆర్థిక భారం తట్టుకోలేకే రేవంత్ రెడ్డి ప్రభుత్వం కోర్టు స్టే వెనుక దాక్కుంటోందని బీజేపీ విమర్శించింది. పథకాలను కొనసాగించే ఉద్దేశం కాంగ్రెస్‌కు లేదని ఆరోపించింది. బీజేపీ ఎప్పటి నుంచో కళ్యాణ లక్ష్మిని స్వాగతిస్తున్నప్పటికీ, షాదీ ముబారక్ పథకాన్ని మత ప్రాతిపదికన ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ప్రవేశపెట్టారని విమర్శిస్తోంది. సంక్షేమ పథకాలు కుల, మతాలకు అతీతంగా పేదలందరికీ సమానంగా అందాలని, కేవలం ఒక వర్గాన్ని ప్రసన్నం చేసుకోవడానికి ప్రాధాన్యత ఇవ్వడాన్ని బీజేపీ తప్పుబడుతోం ది. గతంలో షాదీ ముబారక్ పథ కం కింద నకిలీ వివాహ ధృవీకరణ పత్రాలు, తప్పుడు పత్రాలతో కోట్లాది రూపాయల నిధులు దుర్వినియోగం అయ్యాయని, దీనిపై కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర విచారణ జరపాలని బీజేపీ డి మాండ్ చేస్తోంది. గత పదేళ్ల పాలనలో కేసీఆర్ ప్రభుత్వం ఈ పథకానికి అసెంబ్లీలో చట్టబద్ధమైన పీఠం ఎందుకు కల్పించలేదని బీజేపీ ప్రశ్నించింది. కేవలం జీవోల ద్వారా తాత్కాలికంగా నడపడం వల్లే నేడు కోర్టులో ఈ పరిస్థితి వచ్చిందని, దీనికి బీఆర్‌ఎస్ కూడా బాధ్యత వహించాలని పేర్కొంది. బీఆర్‌ఎస్ నేడు చేస్తున్న ఆందోళనలు కేవలం రాజకీయ ఉనికి కోసమేనని, నిజంగా పేదలపై ప్రేమతో కాదని బీజేపీ నేతలు విమర్శిస్తున్నారు. పేద కుటుంబాల్లో పెళ్లిళ్లకు ఇబ్బంది కలగకుండా, ప్రభుత్వం తక్షణమే కోర్టులో బలమైన కౌంటర్ దాఖలు చేసి కళ్యాణ లక్ష్మి నిధుల ను విడుదల చేయాలని బీజేపీ డిమాండ్ చేస్తోంది. అదే సమయంలో, ఈ పథకాల అమలులో జరుగుతున్న అక్రమాలను అరికట్టి పారదర్శకత తీసుకురావాలని కోరుతోంది.




## కాంగ్రెస్ స్పందన

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై హైకోర్టు స్టే మరియు ప్రతిపక్షాల ఆరోపణలపై కాం గ్రెస్ ప్రభుత్వం, రాష్ట్ర మంత్రులు అధికారికంగా స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సం క్షేమ పథకాలను రద్దు చేయబోదని, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను మరింత పారదర్శకంగా కొనసాగిస్తామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, మంత్రులు స్పష్టం చేశారు. అర్హులైన ఏ ఒక్క పేద కుటుంబానికి కూడా అన్యాయం జరగనివ్వమని, కోర్టు చిక్కులను వీలైనంత త్వర గా పరిష్కరించి నిధుల పంపిణీని పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయడంలో నిర్లక్ష్యం వహించలేదని ప్రభుత్వ న్యాయవాదులు తెలిపారు. గత ప్రభుత్వం చేసిన సాంకేతిక లోపాలు, రాజ్యాంగపరమైన నిబంధనల ఉల్లంఘనలపై హైకోర్టు లేవనెత్తిన ప్రశ్నలకు సరైన లీగల్ డిఫెన్స్ సిద్ధం చేయడం వల్లే సమయం పట్టిందని వివరించారు. ప్రతిపక్షాలు చెప్తున్నట్టుగా ఇది ఉద్దేశపూర్వక ఆలస్యం కాదని, తదుపరి విచారణ నాటికి అన్ని అభ్యంతరాలకు సమాధానాలతో కూడిన సమగ్ర నివేదికను న్యాయస్థానానికి సమర్పిస్తామని మంత్రులు పేర్కొన్నారు. గత పదేళ్ల పాలనలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఈ పథకాలకు అసెంబ్లీలో ఎందుకు చట్టబద్ధత కల్పించలేదని మంత్రి పొన్నం ప్రభాకర్, ఇతర నేతలు ప్రశ్నించారు. కేవలం తాత్కాలిక జీవోలతో కాలక్షేపం చేసి, పథకాలను న్యాయపరమైన వివాదాల్లోకి నెట్టింది కేసీఆర్ ప్రభుత్వమేనని మండిపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు నిధులు సకాలంలో ఇవ్వకుండా పెండింగ్‌లో పెట్టిన బీఆర్‌ఎస్ నేతలు, ఇప్పుడు రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేయడం కేవలం రాజకీయ ఉనికి కోసమేనని కాంగ్రెస్ నేతలు విమర్శించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు ఆర్థిక సాయంతో పాటు తులం బంగారం ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని, దీని నుంచి తప్పుకునే ప్రసక్తే లేదని మంత్రులు పునరుద్ఘాటించారు. అయితే, ప్రస్తుతం కోర్టు స్టే ఉన్నందున ఈ ప్రక్రియ తాత్కాలికంగా ఆగిందని, స్టే తొలగిపోగానే విధివిధానాలు ఖరారు చేస్తామని తెలిపారు.

## చట్టబద్ధత కల్పిస్తారా?

రాబోయే సెప్టెంబర్ అసెంబ్లీ సమావేశాలలో కాంగ్రెస్ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు చట్టబద్ధత కల్పించే అవకాశాలపై రాజకీయ మరియు న్యాయ వర్గాల్లో ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది. అయితే గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ, ఎస్టీ నిధుల దారిమళ్లింపుపై వివాదాలు వచ్చినప్పుడు, చట్టబద్ధత కల్పించడం ద్వారానే ఆ నిధులకు గ్యారెంటీ దొరికింది. అదే వ్యూహాన్ని ఇప్పుడు కళ్యాణ లక్ష్మికి కూడా వర్తింపజేయాలని ప్రభుత్వం భావిస్తోంది. సెప్టెంబర్ లో అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తామని, బీఆర్‌ఎస్ నేతలు హాజరుకావాలని ముఖ్యమంత్రి రే వంత్ రెడ్డి ఇప్పటికే సవాల్ విసిరారు. సెప్టెంబర్ 9న హైకోర్టులో ఈ కేసు తదుపరి విచారణ ఉంది. కోర్టు విచారణకు ముందే లేదా అదే సమయంలో అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టడం ద్వారా తాము సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని కాంగ్రెస్ కోర్టుకు మరియు ప్రజలకు నిరూపించుకోవచ్చు. అసెంబ్లీలో ఈ బిల్లును ప్రవేశపెడితే, ప్రతిపక్ష బీఆర్‌ఎస్, బీజేపీలు దీనిని వ్యతిరేకించలేవు. పైగా "పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్‌ఎస్ చేయలేని పనిని తాము చేసి చూపాం" అని కాంగ్రెస్ క్రెడిట్ క్లెయిమ్ చేసుకోవడానికి ఇది అద్భుతమైన అవకాశం. కానీ చట్టబద్ధత కల్పించడం అనుకున్నంత సులభం కాకపోవచ్చు. బిల్లు రూపకల్పనలో ప్రభుత్వం కొన్ని కీలక అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. బిల్లులోనే తులం బంగారం హామీని కూడా చేర్చాలా? లేదా అనేది పెద్ద ప్రశ్న. ఆర్థిక భారాన్ని అంచనా వేస్తూ చట్టంలో నిబంధనలు పొందుపరచాల్సి ఉంటుంది. నకిలీ సర్టిఫికెట్లతో నిధుల దుర్వినియోగం జరుగుతోందనే ఆరోపణలు (ముఖ్యంగా షాదీ ముబారక్‌లో)ఉన్నందున, లబ్ధిదారుల ఎంపికకు కఠినమైన నిబంధనలను చట్టంలో చేర్చే అవకాశం ఉంది. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాలను నిర్లక్ష్యం చేస్తే ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్తాయి. కాబట్టి, సెప్టెంబర్ అసెంబ్లీ సమావేశాలలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు చట్టబద్ధత కల్పిస్తూ బిల్లు ప్రవేశపెట్టే అవకాశాలు 90% పైగా ఉన్నాయని భావించవచ్చు.

## తులం బంగారంతో పెరగనున్న అదనపు భారం

సాధారణంగా తెలంగాణ వార్షిక బడ్జెట్‌లో కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ పథకాల కోసం ప్రతి ఏటా సుమారు రూ.2,000 కోట్ల నుంచి రూ.2,250 కోట్లు కేటాయిస్తున్నారు. ప్రతి సంవత్సరం సగటున 2 లక్షల నుంచి 2.25 లక్షల మంది పేద ఆడపిల్లల పెళ్లిళ్లకు ఈ పథకం ద్వారా ఆర్థిక సాయం అందుతోంది. ప్రస్తుత నిబంధనల ప్రకారం ఒక్కో లబ్ధిదారునికి రూ.1,00,116 ఇస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో రూ.1.00,116 తో పాటు తులం (10 గ్రాములు) బంగారం ఇస్తామని ప్రకటించింది. ఈ హామీని చట్టంలో చేరిస్తే బడ్జెట్ అంచనాలు పూర్తిగా మారిపోతాయి. ప్రస్తుతం తులం బంగారం ధర సుమారు రూ. 70,000 నుంచి రూ. 75,000 మధ్య పలుకుతోంది. గతంలో ఉన్న రూ.1,00,116 కి అదనంగా ?75,000 బంగారం ధర కలిపితే, ఇప్పుడు ఒక్కో పెళ్లికి ప్రభుత్వం సుమారు రూ.1,75,000 పైగా ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఒక్కొక్కరిపై దాదాపు 75% భారం పెరుగుతుంది. ఈ లెక్కన ఏడాదికి 2 లక్షల మంది లబ్ధిదారులను పరిగణనలోకి తీసుకుంటే, బడ్జెట్ కేటాయింపులు రూ.2,250 కోట్ల నుంచి ఏకంగా రూ.3,500 కోట్ల నుంచి రూ.3,800 కోట్లకు పెరిగే అవకాశం ఉంది. అంటే ప్రభుత్వం పై ప్రతి ఏటా దాదాపు రూ.1,500 కోట్ల అదనపు భారం పడుతుంది. ఇంత భారీ ఆర్థిక భారాన్ని తట్టుకోవడానికి ప్రభుత్వం బిల్లులో కొన్ని లీగల్ మరియు సాంకేతికంగా వడకట్టే విధానాలను ప్రవేశ పెట్టే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. వార్షిక ఆదాయ పరిమితిని తగ్గించడం లేదా ఆధార్-రేషన్ కార్డ్ లింకేజీ ద్వారా నకిలీ లబ్ధిదారులను ఏరివేయడం. దీనివల్ల లబ్ధిదారుల సంఖ్య తగ్గి, బడ్జెట్ భారం కొంతవరకు నియంత్రణలోకి వస్తుంది. బంగారం నేరుగా ఇవ్వ కుండా, దానికి సమానమైన నగదును బాండ్ల రూపంలో లేదా ఫిక్స్‌డ్ డిపాజిట్ రూపంలో ఇచ్చేలా విధివిధానాలు మార్చవచ్చు.

"ఏదేమైనా, ఒక పథకానికి చట్టబద్ధత కల్పించడం అనేది కేవలం కోర్టుల నుంచి రక్షణ పొందడానికే కాదు, ప్రజాస్వామ్యంలో పేద ప్రజల హక్కులను శాశ్వతం చేయడానికి ఉపయోగపడాలి. కాంగ్రెస్ ప్రభుత్వం రాబోయే అసెంబ్లీలో బిల్లు తెచ్చి తన చిత్తశుద్ధిని నిరూపించుకుంటుందా, లేక కేవలం ఆర్థిక భారాల నెపంతో కాలయాపన చేస్తుందా అనేది తేలాల్సి ఉంది. రాజకీయ చదరంగంలో ఏ పార్టీ గెలిచినా, ఓడినా... చివరకు నిరుపేద ఆడబిడ్డల పెళ్లిళ్లకు అందే సాయం మాత్రం ఆగకూడదనేదే క్షేత్రస్థాయి వాస్తవం. సెప్టెంబర్ సభలే దీనికి దిక్సూచి!"

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి



"నేటిధాత్రి" 22వ వసంతపు తోరణం
22ND ANNIVERSARY 2004-2026
చరిత్రను చెప్పాలన్నా, ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"
"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "21 మైలు రాళ్ళు" దాటుకొని ముందుకు సాగుతూ, తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని, తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ "22 వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.
"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో మీరు ఇప్పటివరకు అందించిన, అందిస్తున్న సహాయ, సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....
మీ కట్టా శివ సుబ్రహ్మణ్యం సీఈఓ, నేటిధాత్రి డిజిటల్ మీడియా 8520007444

మీ కట్టా రాఘవేందర్ రావ్ సీఈఓ, నేటిధాత్రి దినపత్రిక 9908658888, 8297779999

# Telangana Politics Center on Kalyana Lakshmi and Shaadi Mubarak Schemes









- **BRS protests for the implementation of these schemes**
- **KTR questions why the government failed to file a counter-affidavit regarding the High Court stay**
- **BRS alleges the government intends to scrap these schemes one way or another**
- **Congress maintains it will not cancel the scheme**
- **Provision of 'tulam' gold has become a financial burden**
- **Government attempts to reduce the financial load**
- **BJP adopts a two-pronged strategy**
- **Possibility of introducing a bill during the September Assembly session**
- **Congress counters, blaming BRS for failing to enact a law**
- **Approval certain if introduced in the Assembly**
- **Welfare should be a poor person's right, not government charity**

**Hyderabad, NetiDhathri:** The political situation has intensified as the Bharat Rashtra Samithi (BRS) calls for state-wide protests against the Congress government over the stalled implementation of the Kalyana Lakshmi and Shaadi Mubarak schemes. It is well known that the Telangana High Court has issued an interim stay on these schemes. BRS Working President KTR alleged that despite the court extending the deadline four times in this case, the Congress government failed to file a counter-affidavit. He lashed out, stating that this stay order was a result of the government's negligence. The BRS alleges that the government is conspiring to completely scrap these schemes—which provide immense support to poor women—by using the court's verdict as a pretext. KTR criticized the Congress for attempting to shelve the scheme to evade the promise made during the elections to provide a tulam (10 grams) of gold in addition to the Kalyana Lakshmi financial assistance. BRS leader R.S. Praveen Kumar alleged that funds are not being released, even though thousands of poor families who have already applied have been making rounds of government offices for months awaiting their cheques. He demanded the immediate clearance of pending applications. BRS cadres staged dharnas and protest demonstrations at all constituency headquarters and mandal offices across Telangana. The BRS women's wing held a unique protest at Hyderabad's Tank Bund; displaying images from the famous 'chicken scene' in the movie Aha Naa Pellanta, they mocked the Congress party's unfulfilled promise of providing a tulam of gold. The leadership called upon the cadre to confront Congress leaders in every village and ward regarding the Kalyana Lakshmi and Shaadi Mubarak funds. Government Fails to File Counter-Affidavit.

The primary reason for the High Court granting an interim stay on the implementation of the 'Kalyana Lakshmi' and 'Shaadi Mubarak' schemes in Telangana is the Congress government's failure to file a counter-affidavit on time. Political and legal circles hold differing opinions regarding the reasons behind the government's hesitation or delay in this matter. The previous BRS government had introduced these schemes solely through eight Government Orders (GOs) rather than enacting specific legislation or passing a resolution in the Assembly. Advocate Vijay Gopal had filed a Public Interest Litigation (PIL) in the High Court, alleging violations of constitutional provisions (Articles 202, 204, and 266) concerning the utilization of budget funds. It is speculated that government counsel may have required more time to prepare a robust response to these technical and legal complexities.




## BRS Allegations

The opposition BRS party—specifically Working President KTR—alleges that the Congress government has a deliberate strategy behind this delay. Congress had promised—as part of its election manifesto—to provide beneficiaries of the 'Kalyana Lakshmi' scheme with ₹1,00,116 in cash along with one tula of gold. BRS alleges that, unable to bear this additional financial burden, the government intentionally delayed filing the counter-affidavit to use the court stay as a pretext to shelve the scheme. Leaders like former Minister Satyavathi Rathod have alleged that the Revanth Reddy government acted negligently with the specific intent of undermining the significance of these prestigious welfare schemes introduced by former CM KCR. Reports indicate that the state's financial position is under severe strain due to schemes like free bus travel and 'Mahalakshmi' currently being implemented in Telangana, and that the High Court had previously expressed concern regarding the financial burden of such freebie schemes. Analysts believe that the court's stay—which led to a temporary halt in the payment process—may have been partly prompted by this lack of funds. After the government requested more time to file its counter-affidavit, the bench led by Justice N.V. Shravan Kumar ordered a halt to the disbursement of funds to beneficiaries under these schemes and adjourned the next hearing to September 9, 2026. The BRS is demanding that the government file a robust counter-affidavit before the next hearing and safeguard these schemes.




## BJP's Dual Response

The Bharatiya Janata Party (BJP) has responded in its characteristic style to the High Court's stay on the 'Kalyana Lakshmi' and 'Shaadi Mubarak' schemes and the Congress government's stance on the matter. The BJP is employing a dual strategy, criticizing both the Congress government and the opposition BRS party regarding this issue. BJP leaders alleged that the Congress government failed miserably to file a counter-affidavit in court. They expressed anger, stating that the financial assistance intended for the weddings of daughters from poor families has been halted due to the negligence of the government's legal team. The BJP criticized the Revanth Reddy government for hiding behind the court stay, alleging that it is unable to fulfill the "tulam of gold" promise made during the elections and cannot bear the associated financial burden. It further alleged that the Congress has no intention of continuing these schemes. While the BJP has long welcomed the 'Kalyana Lakshmi' scheme, it criticizes the 'Shaadi Mubarak' scheme, arguing that it was introduced based on religious grounds for the sake of vote-bank politics. The BJP maintains that welfare schemes should reach all the poor equally, irrespective of caste or religion, and objects to prioritizing specific sections merely to appease them. The party is also demanding a comprehensive inquiry by the Congress government into the past misuse of funds—amounting to crores of rupees—linked to the 'Shaadi Mubarak' scheme through fake marriage certificates and fraudulent documentation. The BJP questioned why the KCR government failed to provide a statutory basis for this scheme in the Assembly during its ten-year tenure. The party stated that the current legal predicament arose precisely because the scheme was run merely through Government Orders (GOs) on a temporary basis, and asserted that the BRS must bear responsibility for this. BJP leaders criticized the protests currently being staged by the BRS, alleging they are driven by a desire for political survival rather than genuine concern for the poor. The BJP demanded that the government immediately file a strong counter-affidavit in court and release the 'Kalyana Lakshmi' funds to ensure that weddings in poor families are not disrupted. Simultaneously, the party called for curbing irregularities and ensuring transparency in the implementation of these schemes.




## Congress Response

The Congress government and state ministers officially responded to the High Court's stay order and the allegations raised by the opposition regarding the 'Kalyana Lakshmi' and 'Shaadi Mubarak' schemes. Chief Minister A. Revanth Reddy and the ministers clarified that the Congress government would not scrap welfare schemes for the poor and pledged to continue the 'Kalyana Lakshmi' and 'Shaadi Mubarak' schemes with greater transparency. They assured that no eligible poor family would face injustice and promised to resolve the legal hurdles as quickly as possible to resume the disbursement of funds. Government lawyers stated that there had been no negligence in filing the counter-affidavit. They explained that the delay was due to the time required to prepare a proper legal defense addressing the High Court's queries regarding technical flaws and violations of constitutional provisions committed by the previous government. The ministers stated that this was not a deliberate delay—as alleged by the opposition—and assured that a comprehensive report addressing all objections would be submitted to the court by the next hearing. Minister Ponnam Prabhakar and other leaders questioned why the BRS government had failed to provide statutory backing for these schemes in the Assembly during its ten-year tenure. They criticized the KCR government for merely stalling with temporary Government Orders (GOs) and pushing the schemes into legal disputes. Congress leaders remarked that BRS leaders—who had kept funds pending and failed to release them on time while in power—were now staging protests on the streets solely to maintain their political relevance. The ministers reiterated that the government is formulating plans to provide one tulam of gold in addition to financial assistance to 'Kalyana Lakshmi' beneficiaries, in accordance with election manifesto promises, and emphasized that there is no question of backing out of this commitment. However, they noted that the process is currently on hold due to a court stay and stated that the modalities would be finalized once the stay is lifted.

## Will Legal Status Be Granted?

There is interesting discussion within political and legal circles regarding the possibility of the Congress government granting statutory status to the 'Kalyana Lakshmi' and 'Shaadi Mubarak' schemes during the upcoming Assembly session in September. Notably, in the past—when controversies arose over the diversion of SC/ST funds in the erstwhile Andhra Pradesh—granting statutory status had provided a guarantee for those funds. The government is now considering applying the same strategy to the Kalyana Lakshmi scheme. Chief Minister Revanth Reddy has already challenged BRS leaders to attend the Assembly session scheduled for September. The next hearing for this case in the High Court is set for September 9. By introducing the bill in the Assembly either before or during the court proceedings, the Congress party could demonstrate to both the court and the public its commitment to social welfare. If the bill is introduced, the opposition parties—BRS and BJP—would be unable to oppose it. Moreover, this presents an excellent opportunity for Congress to claim credit by asserting, "We have accomplished what the BRS failed to do during its ten-year tenure." However, granting statutory status may not be as simple as anticipated; the government must consider several key factors while drafting the bill. A major question remains: should the promise of providing 'tulam' gold be incorporated into the bill itself? Provisions regarding the financial burden need to be incorporated into the legislation. Given the allegations of fund misappropriation involving fake certificates—particularly concerning the 'Shaadi Mubarak' scheme—strict criteria for beneficiary selection are likely to be included in the law. In the current political climate, if the Congress government were to neglect these schemes, it would send the wrong message to the public. Therefore, there is a greater than 90% probability that a bill granting statutory backing to the 'Kalyana Lakshmi' and 'Shaadi Mubarak' schemes will be introduced during the September Assembly session.

## Additional financial burden due to the provision of gold

Typically, the Telangana annual budget allocates between ₹2,000 crore and ₹2,250 crore for the 'Kalyana Lakshmi' and 'Shaadi Mubarak' schemes. On average, financial assistance is provided annually for the weddings of 2 lakh to 2.25 lakh young women from poor families. Under current regulations, each beneficiary receives ₹1,00,116. However, the Congress party announced in its manifesto that, in addition to the ₹1,00,116, it would provide one tulam (10 grams) of gold. If this pledge is enacted into law, budget estimates will undergo a drastic change. Currently, the price of a tulam (10 grams) of gold ranges between ₹70,000 and ₹75,000. Adding this gold cost of ₹75,000 to the existing provision of ₹1,00,116 means the government would have to spend over ₹1,75,000 per wedding—an increase of nearly 75% in the cost per beneficiary. Based on this calculation, and considering 200,000 beneficiaries annually, the budget allocation could surge from ₹2,250 crore to a range of ₹3,500 crore–₹3,800 crore. This implies an additional annual financial burden of approximately ₹1,500 crore on the government. Experts believe the government might incorporate certain legal and technical safeguards into the bill to manage this massive financial load—such as lowering the annual income limit or weeding out ineligible beneficiaries by linking Aadhaar and ration cards. These measures would reduce the number of beneficiaries and bring the budgetary burden under control. Alternatively, instead of providing physical gold, the guidelines could be modified to offer the equivalent value in the form of bonds or fixed deposits. Ultimately, granting statutory backing to a scheme should serve not merely to secure legal protection but to permanently safeguard the rights of the poor in a democracy. It remains to be seen whether the Congress government will demonstrate its sincerity by introducing a bill in the upcoming Assembly session or simply stall for time citing financial constraints. Regardless of which party wins or loses the political chess match, the ground reality is that the financial assistance provided for the marriages of destitute women must not be interrupted. The September sessions will serve as the guiding indicator in this regard.



# ఎంఎండీఆర్ సంస్కరణలు.. ఖనిజ భద్రతే ఆర్థిక భద్రత

**డెస్క్, నేటిధాత్రి:** దేశ ఆర్థిక, వ్యూహాత్మక భద్రతకు కీలకంగా మారుతున్న ఖనిజ వనరులు.. పన్నుల విధానంలో స్పష్టతకు కేంద్రం చర్యలు.. పెట్టుబడులకు అనుకూల వాతావరణం కల్పించడమే లక్ష్యం భారత్‌లో ఖనిజ వనరుల ప్రాధాన్యం రోజురోజుకూ పెరుగుతోంది. ఒకప్పుడు మైనింగ్ రంగానికి సంబంధించిన అంశంగా మాత్రమే భావించిన ఖనిజ భద్రత.. ఇప్పుడు దేశ ఆర్థిక, పారిశ్రామిక, వ్యూహాత్మక భద్రతతో నేరుగా ముడిపడిన అంశంగా మారింది. మౌలిక వసతుల నిర్మాణం నుంచి ఉక్కు పరిశ్రమ వరకు, రక్షణ రంగం నుంచి ఎలక్ట్రిక్ వాహనాల వరకు, పునరుత్పాదక ఇంధనం నుంచి ఆధునిక సాంకేతిక రంగాల వరకు అనేక కీలక రంగాలకు ఖనిజాలు అత్యవసరం. దేశీయంగా అవసరమైన ఖనిజాలను తగిన స్థాయిలో ఉత్పత్తి చేయలేకపోతే దిగుమతులపై ఆధారపడటం పెరిగి, అది చివరకు దేశ ఆర్థిక భద్రతపైనా ప్రభావం చూపే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన మైన్స్ అండ్ మినరల్స్ డెవలప్‌మెంట్ అండ్ రెగ్యులేషన్.. ఎంఎండీఆర్ చట్ట సవరణలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఖనిజాలపై పన్నులు, సెస్‌లు, ఇతర లెవీల విషయంలో స్పష్టమైన, స్థిరమైన విధానాన్ని తీసుకురావడం ద్వారా పెట్టుబడులకు అనుకూల వాతావరణాన్ని కల్పించడమే ఈ సంస్కరణల ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది.



**మూడు దశాబ్దాలుగా కొనసాగిన వివాదం....** భారత్‌లో ఖనిజాలపై పన్నుల విధానానికి సంబంధించి కేంద్రం, రాష్ట్రాల మధ్య దాదాపు 35 ఏళ్లుగా న్యాయపరమైన వివాదం కొనసాగింది. 1957లో రూపొందించిన ఎంఎండీఆర్ చట్టంలో కేంద్ర ప్రభుత్వానికి ఉన్న ఖనిజాభివృద్ధి నియంత్రణాధికారం, రాష్ట్రాలకు ఉన్న ఖనిజ హక్కులపై పన్ను విధించే అధికారం మధ్య స్పష్టమైన పరిమితులు లేకపోవడం ఈ వివాదానికి ప్రధాన కారణాల్లో ఒకటిగా నిలిచింది. రాజ్యాంగం ప్రకారం రాష్ట్రాలకు ఖనిజ హక్కులపై పన్ను విధించే అధికారం ఉన్నప్పటికీ.. ఖనిజాభివృద్ధి ప్రయోజనాల దృష్ట్యా కేంద్రం కొన్ని పరిమితులు విధించగలదు. అయితే ఈ అధికారాల మధ్య స్పష్టత లేకపోవడంతో వివిధ సందర్భాల్లో భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. చివరకు ఈ అంశం సుప్రీంకోర్టు వరకు వెళ్లింది.

**సుప్రీంకోర్టు తీర్పుతో కీలక మలుపు..** ఖనిజాలపై రాయల్టీ, పన్నుల అంశంపై సుప్రీంకోర్టు గతంలో వేర్వేరు సందర్భాల్లో భిన్నమైన అభిప్రాయాలను వ్యక్తం చేసింది. 1989లో ఇండియా సిమెంట్స్ లిమిటెడ్ వర్సెస్ తమిళనాడు కేసులో రాయల్టీని పన్నుగా పరిగణించిన తీర్పు వచ్చింది. అనంతరం 2004లో మరో రాజ్యాంగ ధర్మాసనం ఈ అంశంపై భిన్నమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. రాయల్టీ పన్ను కాదని, అది ఒప్పందపరమైన చెల్లింపు అని పేర్కొంటూ రాష్ట్రాలకు కొన్ని పన్నులు విధించే అధికారం ఉందని స్పష్టం చేసింది. ఈ దీర్ఘకాలిక వివాదానికి 2024లో సుప్రీంకోర్టు ఇచ్చిన మినరల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ వర్సెస్ ఎస్‌ఏఐఎల్ తీర్పుతో కీలక స్పష్టత వచ్చింది. రాయల్టీ పన్ను కాదని, ఖనిజ హక్కులు, ఖనిజాలు ఉన్న భూమిపై పన్ను విధించే రాజ్యాంగబద్ధ అధికారం రాష్ట్రాలకు ఉందని కోర్టు గుర్తించింది.



**పెట్టుబడులకు స్థిరత్వం...** మైనింగ్ రంగంలో భారీ పెట్టుబడులు అవసరం. ఒకసారి గనిపై పెట్టుబడి పెట్టిన తర్వాత సంవత్సరాల తరువాత కొత్త పన్నులు లేదా లెవీలు విధిస్తే ప్రాజెక్టు ఆర్థిక జఋఖఎఅశ్రీఃఎ దెబ్బతినే అవకాశం ఉంది. అందుకే పెట్టుబడిదారులకు ముందుగానే పన్నుల భారం ఎంత ఉంటుందో అంచనా వేసుకునే అవకాశం కల్పించడం కీలకం. వివిధ దశల్లో పన్నులు, సెస్‌లు, లెవీలు పెరిగితే ఖనిజాన్ని వెలికితీసే మొత్తం వ్యయం పెరుగుతుంది. అది చివరకు ఖనిజ ధర పెరగడానికి, దేశీయ ఉత్పత్తి పోటీ సామర్థ్యం తగ్గడానికి దారితీయవచ్చు. రాష్ట్రాల మధ్య పన్నుల భారం భారీగా మారితే ఖనిజ మార్కెట్ కూడా విభజితమయ్యే అవకాశం ఉంటుంది.

**లిథియం నుంచి అరుదైన ఖనిజాల వరకు...** భారత్ భవిష్యత్ ఆర్థిక వ్యవస్థకు కీలకమైన లిథియం, కోబాల్ట్, నికెల్, అరుదైన భూఖనిజాల అవసరం వేగంగా పెరుగుతోంది. ఎలక్ట్రిక్ వాహనాలు, బ్యాటరీలు, పునరుత్పాదక ఇంధన వ్యవస్థలు, ఆధునిక సాంకేతిక రంగాల విస్తరణతో ఈ ఖనిజాల ప్రాధాన్యం మరింత పెరుగుతోంది. దేశంలో ఈ ఖనిజాల అన్వేషణ, ఉత్పత్తి పెట్టుబడిదారులకు ఆకర్షణీయంగా లేకపోతే.. అవసరాల కోసం విదేశీ సరఫరాలపై ఆధారపడాల్సి రావచ్చు. అందుకే దేశీయ ఖనిజ వనరులను సమర్థంగా వినియోగించడం ఆర్థిక స్వావలంబనలో కీలక భాగంగా మారుతోంది.

**కేంద్రం-రాష్ట్రాల మధ్య సమతుల్యత...** అయితే ఈ సంస్కరణలతో కేంద్రం, రాష్ట్రాల మధ్య అధికారాల సమతుల్యతపై చర్చ కూడా కొనసాగుతోంది. ఖనిజ వనరులపై పన్నులు విధించే రాష్ట్రాల రాజ్యాంగబద్ధ అధికారాలను పరిమితం చేయడం వల్ల రాష్ట్రాల ఆదాయంపై, ఆర్థిక స్వయం ప్రతిపత్తిపై ప్రభావం పడొచ్చని విమర్శలు ఉన్నాయి. మరోవైపు కేంద్రం మాత్రం ఖనిజాభివృద్ధికి సంబంధించిన అంశాల్లో రాష్ట్రాల పన్నులపై పార్లమెంట్ చట్టపరమైన పరిమితులు విధించే రాజ్యాంగబద్ధ అధికారం కలిగి ఉందని పేర్కొంటోంది. అందువల్ల ఇది కేవలం కేంద్రం-రాష్ట్రాల మధ్య ఆదాయ వివాదంగా చూడలేమని, దేశవ్యాప్తంగా ఒకే విధమైన ఖనిజ ఆర్థిక వ్యవస్థకు అవసరమైన సంస్కరణగా చూడాల్సి ఉంటుందని కేంద్రం వాదన.

**ఎంఎండీఆర్ సవరణల ఉద్దేశం ఏమిటి?..** సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఎంఎండీఆర్ చట్టానికి 2026లో సవరణలను తీసుకొచ్చింది. ఈ బిల్లు 2026 ఆగస్టు 12న లోక్‌సభలో, ఆగస్టు 13న రాజ్యసభలో ఆమోదం పొందింది. ఖనిజాలపై పన్నుల వ్యవస్థను మరింత ఏకరీతిగా, ముందుగా అంచనా వేసుకునేలా, పెట్టుబడులకు అనుకూలంగా మార్చడం దీని ప్రధాన ఉద్దేశం. కొత్త విధానం ప్రకారం రాష్ట్రాలు ఖనిజ హక్కులు, ఖనిజాలు ఉన్న భూమిపై విధించే అదనపు పన్నులు, సెస్‌లు, ఇతర లెవీలకు స్పష్టమైన చట్టపరమైన పరిమితులు ఉండేలా చూడాలని కేంద్రం భావిస్తోంది. ఒక రాష్ట్రంలో పనిచేసే మైనింగ్ కంపెనీకి, మరో రాష్ట్రంలో అదే రకమైన ఖనిజాన్ని వెలికితీసే కంపెనీకి కేవలం స్థానాన్ని బట్టి పూర్తిగా భిన్నమైన పన్నుల భారం పడకుండా చూడటం ద్వారా పెట్టుబడుల నిర్ణయాల్లో స్థిరత్వం తీసుకురావాలన్నది సంస్కరణల ఉద్దేశం.

**పాత బకాయిలపై కీలక నిబంధన...** 2024 సుప్రీంకోర్టు తీర్పు తర్వాత కొన్ని రాష్ట్రాలు 2004, 2005 నుంచి వెనక్కి వెళ్లి ఖనిజ సంబంధిత పన్ను బకాయిలను డిమాండ్ చేసే అవకాశం ఏర్పడింది. దీంతో మైనింగ్ కంపెనీలపై వేల కోట్ల రూపాయల వరకు ఆర్థిక భారం పడే పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో కొత్త సవరణలో గతంలో విధించిన, కానీ ఇంకా వసూలు కాని కొన్ని రాష్ట్ర లెవీలను కొత్త చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత చెల్లుబాటు కానివిగా పరిగణించే నిబంధన ఉంది. అయితే ఇప్పటికే చెల్లించిన లేదా వసూలు చేసిన మొత్తాలను తిరిగి చెల్లించరు. దీని ద్వారా పాత బకాయిల విషయంలో నిరంతర అనిశ్చితికి ముగింపు పలకాలని ఉద్దేశిస్తున్నారు.






**రాష్ట్రాల ఆదాయానికి ఏం జరుగుతుంది?....** ఈ సవరణతో రాష్ట్రాలకు వచ్చే రాయల్టీ, ఆక్షన్ ప్రీమియం వ్యవస్థ మారడం లేదు. రాష్ట్రాలకు రాయల్టీలు, వేలం ప్రీమియంలు, ఇతర చట్టబద్ధ మార్గాల ద్వారా ఖనిజ సంబంధిత ఆదాయం కొనసాగుతుంది. ప్రధానంగా రాష్ట్రాలు అదనంగా విధించే పన్నులు, సెస్‌లు, ఇతర లెవీల విషయంలోనే స్పష్టమైన పరిమితులు తీసుకురావడంపై సంస్కరణ దృష్టి సారించింది.

**మైనింగ్ రంగంలో విస్తృత సంస్కరణలు...** 2015 నుంచి కేంద్ర ప్రభుత్వం మైనింగ్ రంగంలో పారదర్శక వేలాలు, ఖనిజ అన్వేషణ, గనుల అభివృద్ధిని వేగవంతం చేయడంపై దృష్టి పెడుతోంది. 2023, 2025లో చేపట్టిన ఎంఎండీఆర్ సంస్కరణల ద్వారా కీలక, వ్యూహాత్మక ఖనిజాల అన్వేషణ, ఉత్పత్తికి అవకాశాలు మరింత విస్తరించాయి. కోల్ బ్లాకులకు ఇన్సూరెన్స్ ష్యూరిటీ బాండ్లను పనితీరు బ్యాంక్ గ్యారంటీలకు ప్రత్యామ్నాయంగా ఉపయోగించే అవకాశం, వేగవంతమైన వేలం విధానాలు, కీలక మరియు వ్యూహాత్మక ఖనిజాల బ్లాకుల వేలం వంటి చర్యలు కూడా ఈ సంస్కరణల్లో భాగంగా ఉన్నాయి. వీటి ద్వారా మైనింగ్ ప్రాజెక్టులకు నిధులు సమకూర్చడం, గనులను త్వరగా కార్యకలాపాల్లోకి తీసుకురావడం సులభతరం చేయాలన్నది లక్ష్యం.



**కోకింగ్ కోల్‌కు ప్రత్యేక ప్రాధాన్యం....** భారత్ ఉక్కు పరిశ్రమకు అత్యంత కీలకమైన కోకింగ్ కోల్‌ను కీలక, వ్యూహాత్మక ఖనిజంగా గుర్తించడం కూడా ఈ మారుతున్న విధానానికి ఉదాహరణ. దీని ద్వారా ఖనిజ విధానాన్ని కేవలం ప్రభుత్వ ఆదాయం, మైనింగ్ కార్యకలాపాలకే పరిమితం చేయకుండా దేశ పారిశ్రామిక సామర్థ్యం, సరఫరా భద్రతతో అనుసంధానిస్తున్న విధానం స్పష్టమవుతోంది. మొత్తంగా చూస్తే.. ఎంఎండీఆర్ సంస్కరణల ప్రధాన దిశ స్పష్టంగా కనిపిస్తోంది. దేశంలో ఖనిజ అన్వేషణను పెంచడం, గనులను వేగంగా ఉత్పత్తిలోకి తీసుకురావడం, పెట్టుబడిదారులకు పన్నుల విషయంలో స్పష్టత కల్పించడం, అనూహ్యమైన అదనపు ఖర్చులను తగ్గించడం, దేశీయ ఖనిజ సరఫరాను బలోపేతం చేయడం ఈ సంస్కరణల లక్ష్యాలు. ఆత్మనిర్భర్ భారత్, వికసిత్ భారత్ 2047 లక్ష్యాల దిశగా అడుగులు వేస్తున్న భారత్‌కు ఖనిజ వనరుల భద్రత కీలకంగా మారింది. అందుకే 'మినరల్ సెక్యూరిటీ ఈజ్ ఎకనామిక్ సెక్యూరిటీ' అనే భావనకు మరింత ప్రాధాన్యం ఏర్పడుతోంది. భవిష్యత్ పరిశ్రమలు, రక్షణ, ఇంధనం, సాంకేతిక రంగాలకు అవసరమైన ఖనిజాలను దేశీయంగా భద్రపరచగలిగితేనే దీర్ఘకాలిక ఆర్థిక, వ్యూహాత్మక స్వావలంబన సాధ్యమవుతుంది.

# వరంగల్ లో మోకుదెబ్బ రాష్ట్ర కమిటీ సమావేశాన్ని జయప్రదం చేయాలి

**హైదరాబాద్, నేటిధాత్రి:** ఈ నెల 23 ఆదివారం రోజున వరంగల్ జిల్లా కేంద్రంలో జరిగే గౌడజన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర కమిటీ సమావేశాన్ని విజయవంతం చేయాలని జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్, మోకుదెబ్బ సెక్రటరీ జనరల్ రాగుల సిద్దిరాములు గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరంగల్ జిల్లా కేంద్రంలోని వరంగల్ జిల్లా కేంద్రంలోని పోచమ్మ మైదన్ లోని వరంగల్ హౌస్ మినీ ఫంక్షన్ హాల్ లో ఉదయం 11 గంటలకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రంలోని జాతీయ నాయకులు, తెలంగాణ రాష్ట్ర కమిటీ నాయకులు, తెలంగాణ జిల్లాలలోని అన్ని జిల్లా అధ్యక్షులు, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సంఘ నిర్మాణం, రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు, రాష్ట్ర నాయకులను జిల్లాల ఇన్చార్జిలుగా నియమించడం, భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ తదితర అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. కావున రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మోకుదెబ్బ ముఖ్య నాయకులందరూ అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు.



## ఈ నెల 22 న మహా శాస్త సేవా సంఘం ఆధ్వర్యంలో ఉత్తమ పురస్కారాలు

**హైదరాబాద్, నేటిధాత్రి:** దక్షిణ భారత దేశంలో పరిధిలోని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటన, కేరళ రాష్ట్రాలలో ఉన్న అయ్యప్పస్వామి దేవాలయాలు, అయ్యప్పస్వామి గురుస్వాములు, దేవాలయాల్లో అన్నదాన కార్యమాలు, వివిధ సేవల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి మహా శాస్త సేవా సంఘం ఆధ్వర్యంలో ఉత్తమ పురస్కారాలు ఈ నెల 22 న అందజేయనున్నట్లు మహా శాస్త సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సుదగాని రాజు గౌడ్ గురుస్వామి తెలిపారు. ఈ సందర్భంగా గురుస్వామి మాట్లాడుతూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటన, కేరళ రాష్ట్రాలలో ఉన్న అయ్యప్పస్వామి దేవాలయాలు మండలకాలంలో నిత్యం అన్నదానాలు, అయ్యప్పస్వామి పూజల్లో పాల్గొంటూ ఆధ్యాత్మికతను పెంపొందిస్తున్న అయ్యప్పస్వామి గురుస్వాములు, వివిధ కార్యక్రమాల్లో నిస్వార్థంగా సేవలు అందించిన వారికి 2026 సంవత్సర అన్నపూర్ణ, గురు పురస్కార్, ఉత్తమ సేవకులు పురస్కారాలు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. 22 న హైదరాబాద్ చిక్కడపల్లిలోని త్యాగరాయ గానసభ వేదికగా ప్రదానోత్సవం ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేరళ పందలం రాజవంశీయులు రాజా తిరుణాల్ సురేష్ వర్మ, గౌరవ అతిధులుగా హైదరాబాద్ గౌతమ్ ఇండస్ట్రీస్ చైర్మన్ డాక్టర్ బాలరాజు ముదిరాజ్ గురుస్వామి, శక్తీయ మంత్ర విద్యాపీఠం భరణి వెంకటేశన్ తంత్రీ, అంగాల్ పరమేశ్వరి పీఠం డాక్టర్ తంగవేలు సంతోష్ గురుస్వామి, మహాశాస్త తంత్ర పీఠం డాక్టర్ కుసుమ ప్రదీప్ తంత్రి హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఈ మహోత్తరమైన ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని వివిధ ప్రాంతాల అయ్యప్పస్వామి దేవాలయాల బాధ్యులు, గురుస్వాములు, సేవకులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని మహాశాస్త సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సుదగాని రాజు గౌడ్ గురుస్వామి తెలిపారు.






# జిల్లా స్థాయి చెస్ పోటీల్లో ఆదర్శ చెస్ అకాడమీ విద్యార్థుల ప్రతిభ.



**జహీరాబాద్, నేటిధాత్రి:** మెదక్: సంగమిత్ర స్కూల్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి చెస్ ఎంపిక పోటీల్లో ఆదర్శ చెస్ అకాడమీ విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ పోటీల్లో మొత్తం 120 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఆదర్శ చెస్ అకాడమీ నుంచి శ్రీనిధితో పాటు పలువురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం విశేషం. విద్యార్థుల ప్రతిభను గుర్తించిన చీఫ్ ఆర్బిటర్ రాజేందర్ మరియు ఆర్బిటర్ విజ్ఞాన్ రాష్ట్ర స్థాయి ఎంపికలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులకు ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు కుష్వంత్ బహుమతులను ప్రదానం చేసి అభినందించారు. విద్యార్థులు చెస్‌లో మరింతగా రాణించి జిల్లా, రాష్ట్ర స్థాయిలో మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ఆదర్శ చెస్ అకాడమీ విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం పట్ల అకాడమీ నిర్వాహకులు, కోచ్‌లు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

# శాంతిభద్రతలపై దృష్టి పెట్టాలి



**సీఐ కార్యాలయంలో తనిఖీలు నిర్వహించిన ఎస్పీ నరసింహ...**

**కోదాడ, నేటిధాత్రి:** రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాల తనిఖీల్లో భాగంగా కోదాడ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణా రెడ్డి తో కలిసి శుక్రవారం సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ కోదాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం తనిఖీ చేశారు. సిబ్బంది గౌరవ వందనం స్వీకరించి కార్యాలయం ప్రాంగణంలో మొక్కలు నాటారు. సిబ్బందితో మాట్లాడి సామర్థ్యంతో పని చేసి బాధితులకు, పౌరులకు పోలీసు సేవలు అందించాలని అన్నారు. సర్కిల్ పరిధిలో ఉన్న కోదాడ రూరల్, అనంతగిరి, చిలుకూరు, చింతలపాలెం, మెల్లచెరువు పోలీస్ స్టేషన్ లకు సంభందించిన కేసుల నమోదు, దర్యాప్తు పరిశీలించారు. అయా పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాల చరిత్ర రికార్డ్స్ ను, సస్పెక్ట్ షీట్స్, రౌడీ షీట్స్ రికార్డ్స్ తనిఖీ చేశారు, సర్కిల్ పరిధిలో ఉన్న స్టేషన్ ల పనితీరు, సిబ్బంది పనితీరు బాగా ఉన్నది అని అభినందించారు, కేసులు, పిర్యాదులు పెండింగ్ ఉంచకుండా పని చేయాలని అన్నారు.. అనుమానిత వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచి నేరాలను నివారించాలని అధికారులను, సిబ్బందిని ఆదేశించారు.



సర్కిల్ పరిధిలో చాలా విద్యాసంస్థలు ఉన్నాయి విద్యాసంస్థల్లో విద్యార్థులు ఎలాంటి గొడవలు పెట్టుకోకుండా, వ్యసనాలకు లోనూ కాకుండా పోలీసు ప్రజా భరోసా ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ అవగాహన కల్పిస్తున్నాము. అంతరాష్ట్ర సరిహద్దు కలిగి ఉన్నందున నిఘా అప్రమత్తం చేశాను చెక్ పోస్ట్ ల ద్వారా తనిఖీలు నిర్వహిస్తున్నాం అన్నారు, అలాగే ప్రతి రోజూ స్టేషన్ ల పరిధిలో ఉన్న అన్ని ప్రధాన మార్గాల్లో వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నాం అన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఎన్ఫోర్స్మెంట్ నిర్వహిస్తూ చర్యలు తీసుకున్నాం అన్నారు. అక్రమ రవాణా జరగకుండా నిఘా విభాగాన్ని, సమాచార వనరులను అభివృద్ధి చేశామని తెలిపారు. దొంగతనాల నివారణకోసం ఎక్కువ మొత్తంలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నాము, సీసీటీవీ కెమెరాలను జిల్లా కేంద్రానికి అనుసందానం చేశాం అన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, కోదాడ సర్కిల్ ఇంచార్జీ సిఐ మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణా రెడ్డి, ఎస్ఐ లు నవీన్ కుమార్, యాకూబ్, అంజి రెడ్డి, డిసిఆర్బి సిబ్బంది అంజన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, సీసీ సందీప్, టెక్నికల్ కానిస్టేబుల్ అబెద్, సిబ్బంది ఉన్నారు.

# పాలిటెక్నిక్ విద్యను నిర్వీర్యం చేసే జీవో 97ను రద్దు చేయాలి

**విద్యార్థులకు మద్దతుగా నిలిచిన మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు...**

**బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో నస్పూర్‌లో రాస్తారోకో...**



**నస్పూర్, నేటిధాత్రి:** పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసేలా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను నిరసిస్తూ బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో శుక్రవారం నస్పూర్ పట్టణంలోని సీసీసీ కార్నర్ ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. బీఆర్ఎస్వీ మంచిర్యాల నియోజకవర్గ అధ్యక్షుడు దగ్గుల మధుకుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు బడికల శ్రావణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థుల నిరసనకు మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా దివాకర్ రావు, బడికల శ్రావణ్, దగ్గుల మధుకుమార్ మాట్లాడుతూ.. పదో తరగతి అనంతరం పాలిటెక్నిక్ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించే కోర్సులను రద్దు చేసే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. పాలిటెక్నిక్ విద్యను దెబ్బతీసేలా జీవో నంబర్ 97ను తీసుకురావడం సరికాదన్నారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి గుర్తింపు కల్పించే పేరుతో పాలిటెక్నిక్ విద్యను నిర్వీర్యం చేయాలని ప్రభుత్వం చూస్తోందని ఆరోపించారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో చదువుతున్న పాలిటెక్నిక్ కోర్సులను ఐటీఐ విద్యతో సమానంగా చూడకుండా, వాటి ప్రత్యేకతను కాపాడాలని కోరారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బాధ్యత నుంచి తప్పించుకునేందుకే విద్యా పథకాలను ఇతర పథకాలతో అనుసంధానం చేస్తున్నారని విమర్శించారు. విద్యార్థుల సమస్యలను ప్రశ్నిస్తే పోలీసులతో వారి గొంతు నొక్కే ప్రయత్నం చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. ప్రైవేట్ వ్యక్తులు, సంస్థలకు ప్రయోజనం చేకూరే విధంగా జీవో 97ను రూపొందించారని ఆరోపించారు. ఇప్పటికే ఇంటర్ విద్యను పాఠశాల విద్యలో విలీనం చేసే నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం, ఇప్పుడు పాలిటెక్నిక్ విద్యపై కూడా ప్రయోగాలు చేయడం ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు ఎర్రోళ్ల నరేష్, ఎండీ నాయబ్, శ్రీకాంత్, బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు కాటం రాజుకుమార్, చెన్నూర్ నియోజకవర్గ యువ నాయకులు ఎస్‌డీ జాకీర్, గోగార్ల శివ, కందుల ప్రశాంత్, సాజిద్ (సజ్జు), నస్పూర్ పట్టణ అధ్యక్షుడు ఆకూరి సుబ్బన్న, వంగ తిరుపతి, మెరుగు పవన్, సురేందర్ రెడ్డి, హైమద్‌తో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం భక్తిశ్రద్ధలతో

**పరకాల, నేటిధాత్రి:** శ్రావణ మాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం సందర్భంగా పరకాల పట్టణంలో మహిళలు వరలక్ష్మీ వ్రతాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రావణ మాసంలో మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగల్లో వరలక్ష్మీ వ్రతం ప్రధానమైనది. అష్టలక్ష్ములకు ప్రతీకగా భావించే వరలక్ష్మీదేవిని పుష్పాలు, పసుపు, కుంకుమలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వరలక్ష్మీదేవిని భక్తిశ్రద్ధలతో ఆరాధించడం ద్వారా కుటుంబంలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని భక్తుల విశ్వాసం. వ్రతం అనంతరం ముత్తైదువులను, సుమంగళులను ఆహ్వానించి పసుపు, కుంకుమ, తాంబూలం, నానబెట్టిన శనగలు, గాజులు, పండ్లు, బ్లౌజ్‌పీస్ తదితరాలతో వాయనం సమర్పించి వారి ఆశీస్సులు తీసుకున్నారు. కుటుంబ సభ్యుల దీర్ఘాయుష్షు, ఆరోగ్యం, ఇంటి సౌభాగ్యం కోసం మహిళలు వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించారు. శ్రావణ శుక్రవారం సందర్భంగా ఆలయాలు, ఇళ్లలో ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పరకాల ప్రాంతంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.



# ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి.. దోమల నివారణకు ప్రత్యేక చర్యలు

**మంచిర్యాల, నేటధాత్రి:** ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ సీజనల్ వ్యాధుల వ్యాప్తిని అరికట్టేందుకు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 8వ డివిజన్‌లో ప్రత్యేక పారిశుధ్య చర్యలు చేపట్టారు. దోమల ద్వారా డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యల్లో భాగంగా డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో దోమల నివారణ మందును పిచికారీ చేయించారు. 8వ డివిజన్ కార్పొరేటర్ మేకల రమేష్ మున్సిపల్ అధికారులతో మాట్లాడి సిబ్బందిని డివిజన్‌కు రప్పించారు. అనంతరం ఆయా ప్రాంతాల్లో స్వయంగా పర్యవేక్షిస్తూ దోమల నివారణ మందు పిచికారీ కార్యక్రమాన్ని నిర్వహించారు. వర్షాకాలంలో నీరు నిల్వ ఉండటం వల్ల దోమల వృద్ధి పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కార్పొరేటర్ రమేష్ ప్రజలకు సూచించారు. సీజనల్ వ్యాధుల నివారణకు మున్సిపల్ సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ అవసరమైన చర్యలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ తోట రమేష్, రంజిత్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## దోమల నివారణకు సర్పంచ్ చాట్ల విజయ రవీందర్ చర్యలు

**గ్రామాల్లో భారీగా దోమల మందు, గడ్డి మందు, బ్లీచింగ్ పౌడర్ చల్లడం ప్రారంభం...**

**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** మండలంలో దోమల బెడద పెరుగుతున్న నేపథ్యంలో మొగుళ్లపల్లి గ్రామ సర్పంచ్ చాట్ల విజయ రవీందర్ ప్రజారోగ్యానికి పెద్దపీట వేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని వాడల ఇరువైపులా దోమల మందు, గడ్డి మందు పిచికారీతో పాటు బ్లీచింగ్ పౌడర్ చల్లే కార్యక్రమాన్ని సర్పంచ్ స్వయంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మురుగు నీరు నిల్వ ఉండే ప్రాంతాలు, పొదలు, కాలనీల చుట్టూ ప్రత్యేకంగా ఫాగింగ్ నిర్వహిస్తున్నారు. వర్షాలు, కారణంగా దోమలు విపరీతంగా పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వాటి నివారణకు ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని సర్పంచ్ చాట్ల విజయ రవీందర్ తెలిపారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి వారం ఈ కార్యక్రమం కొనసాగుతుందని హామీ ఇచ్చారు. సర్పంచ్ తీసుకున్న ఈ చొరవను గ్రామ ప్రజలు హర్షిస్తున్నారు. "దోమల బెడదతో రాత్రులు నిద్ర కూడా సరిగా లేదు. ఇప్పుడు సర్పంచ్ గారు స్వయంగా వచ్చి మందు చల్లిస్తుండటంతో మాకు ఎంతో ఉపశమనంగా ఉంది" అని స్థానికులు మెప్పు వ్యక్తం చేశారు. ప్రజారోగ్యమే లక్ష్యంగా సర్పంచ్ చేస్తున్న ఈ సేవలపై గ్రామంలో అంతటా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.



# గత పది ఏండ్ల అవినీతిపై జరిపిన విజిలెన్స్ రిపోర్ట్స్ పై రోజుకో కథనం




# వందల విజిలెన్స్ రిపోర్ట్‌లు.. గుట్టలు గుట్టలుగా బుట్ట ధాఖలు!

## గత పదేళ్లలో జరిగిన అక్రమాలపై నిగ్గు తేల్చని దర్యాప్తులు!

- విచిత్రమేమిటంటే ఆరోపణలు ఎదుర్కొన్న వాళే విజిలెన్స్ అధికారులు!
- రిజిస్ట్రేషన్ శాఖలో అక్రమాలు చేసేది, చేయించేది వాళ్లే?
- విజిలెన్స్ అధికారులుగా వచ్చి లెక్కలు చూసేది వాళ్లే!

## "నేటిధాత్రి" కొన్ని వందల కథనాలు రాసింది






## మైనింగ్ పేరు చెప్పి ఇసుకాసురులు రెచ్చిపోయారు!

## గ్రానైట్ తవ్వకాలలో లెక్కలేనంత అక్రమాలు జరిగాయి

## వైద్య ఆరోగ్య శాఖలో జరిగిన అవినీతి అంతా ఇంతా కాదు

**హైదరాబాద్,నేటిధాత్రి:**

ఓ వైపు వేలు, లక్షల్లో జీతాలు తీసుకుంటే అడుగుడునా అవినీతి చేసుకుంటూ, కోట్లు సంపాదించిన ఉద్యోగులున్నారు. ఉద్యోగుల సహకారంతో వందల కోట్లు సంపాదించిన వ్యాపారులున్నారు. ఇటు ప్రభుత్వాన్ని మోసం చేస్తూ, అటు వ్యాపారులు నుంచి పెద్దఎత్తున ముడుపులు తీసుకున్న ఉద్యోగులు అనేక శాఖలో వందల మంది వున్నారు. మరి అలాంటి వారికి శిక్షలు పడలేదా? అంటే పడలేదు. వారిపై చర్యలు తీసుకోలేదు. కారణం వారికి రాజకీయ పార్టీ నాయకులతోడు, ప్రభుత్వ పెద్దల అండదండలు పుష్కలంగా వుండడంతో ఇలాంటి అవినీతి కార్యకలాపాలు పెద్దఎత్తున జరిగిన సందర్భాలు అనేకం వున్నాయి. అలా తెలంగాణలో ఈ పదేళ్లకాలంలో జరిగిన అవినీతి కొన్ని వేల కోట్ల రూపాయలు అంటే ఆశ్చర్యపోనక్కర్లేదు. ముఖ్యంగా రెవిన్యూ, రిజిస్ట్రేషన్, మైనింగ్ ,వైద్య శాఖల్లో పెద్దఎత్తున అవినీతి చోటు చేసుకున్నట్లు తేలింది. అవినీతి ఆరోపణలు రాగానే రాష్ట్ర ప్రభుత్వం విజిలెన్స్ ఎంక్వౌరీ వేయడం, అదికారులు వెల్లడం తూతూ మంత్రమైపోయింది. కొన్ని సార్లు ఒక రోజు, మరికొన్ని సార్లు మూడు నాలుగు రోజులు హడావుడి చేసి, వందల పేజీల ఎంక్వౌరీ రిపోర్టులు తయారు చేసిన సందర్భాలు కూడా అనేకం వున్నాయి. కాని ఫలితం ఏం జరిగింది? ఎక్కడ వేసిన గొంగలి అక్కడే వుంది. ఆ ఎంక్వౌరీ రిపోర్టు బుట్టదాఖలౌతోంది. ఇదే తంతు. గత పదేళ్ల కాలంలో అనేక ఎంక్వౌరీలు జరిగాయి. వాటిని నేటిదాత్రి అనేక సార్లు రాసింది. కాని ఏం జరిగింది? ఎంక్వౌరీ చేయడం దగ్గరే ఆగిపోయింది. ఎంక్వౌరీ రిపోర్టు బైట పెట్టిన సందర్భాలు కూడా వున్నాయి. అయినా ఎక్కడా ఏ అధికారి మీద చర్యలు తీసుకున్నది లేదు. ఏ అక్రమ వ్యాపారి మీద చర్యలు లేవు. ఇలా పదేళ్ల కాలంలో పెద్దఎత్తున అవినీతి చోటు చేసుకున్నది. ప్రబుత్వానికి రావాల్సిన రాయల్టి కూడా అందకుండా పోయింది. వ్యాపారులు హైదరాబాద్‌లో పెద్దఎత్తున ఆస్థులు కూడబెట్టుకున్నారు. ఉద్యోగులు కూడా హైదరాబాద్‌లో ఆస్తులు పోగేసుకున్నారు. కాని వారి మీద ఈగ కూడా వాలలేదు. వాటిలో కొన్ని మచ్చుకు చెప్పుకుందాం. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పెద్దఎత్తున గ్రానైట్ వ్యాపారం సాగుతుంది. ఒక్క కరీంనగర్ పట్టణ చుట్టుపక్కలే కొన్ని వందల క్వారీలలో గ్రానైట్ వ్యాపారం సాగుతోంది. ఇక్కడి నుంచి విదేశాలలకు కూడా కొన్ని వేల కోట్ల రూపాయల విలువైన గ్రానైట్ తరలిపోతుంది. అలా గ్రానైట్ వ్యాపారం సాగించే వ్యాపారులందరూ రాయల్టీ పెద్ద ఎత్తున ఎగవేతదారులే. అందులో బడాబడా వ్యాపారులే కాదు, రాజకీయ నాయకులు కూడా వున్నారు. దాంతో అదికారులు ఆ వ్యాపారాల వైపు తొంగి చూడరు. వాళ్లు చెప్పిందే రాసుకుంటారు. క్షేత్ర స్థాయి పరిశీలన జరగదు. ప్రభుత్వ అనుమతులు ఎంత వరకు వున్నాయి. వ్యాపారులు ఎంత వ్యాపారంచేస్తున్నారు. ప్రభుత్వం ఎంత స్థలానికి పర్మిషన్ ఇచ్చింది. వ్యాపారులు ఎంత స్థలంలో గ్రానైట్ తవ్వకాలు సాగిస్తున్నారు. అనేది కూడా పట్టించుకున్న పాపాన పోలేదు. అదో మాయా ప్రపంచం అనికూడా నేటిధాత్రి అనేక కథనాలు రాసింది. ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చిన స్థలం పక్కన దళిత రైతుల భూములు కూడా తీసుకొని గ్రానైట్ వ్యాపారం సాగిస్తున్నకంపనీలున్నాయి. కంపనీలు సాగిస్తున్న వ్యాపారంపై ప్రభుత్వం పూర్తి స్థాయి దృష్టిపెట్టాల్సిన అవసరంవుంటుంది. గ్రానైట్ కంపనీల మూలంగా వ్యాపారికి తప్ప ప్రభుత్వానికి కూడా పెద్దగా రాయల్టీ అందడం లేదు. పైగా పర్యావరణం పాడౌతోంది. చెరువులు ఆనవాలులేకుండాపోతున్నాయి. వ్యవసాయ పొలాలు ఆగమౌతున్నాయి. గ్రానైట్ రాళ్ల రవాణ వల్ల ప్రజలకు అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఇలా ప్రజలుకూడా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇలా లెక్కకు మించి గ్రానైట్ తవ్వకాల జరుపుతున్న కంపనీలపై విజిలెన్స్ ఎంక్వౌరీలు జరిగాయి. కాని రిపోర్టులు కూడా సమర్పించారు. కాని ఆయా కంపనీలపై చర్యలు తీసుకున్నది లేదు. వ్యాపారుల చెల్లించాల్సిన రాయల్టీ వసూలు చేసింది లేదు. కింది స్థాయి అదికారుల నుంచి పై స్థాయి దాకా అదికారులు అవినీతి మూలంగా ప్రభుత్వానికి చెందాల్సిన సొమ్ము మధ్యలోనే మాయమౌతోంది. విజిలెన్స్ రిపోర్టులు మరుగున పడిపోతున్నాయి. ఇక రాష్ట్రంలో ఇసుక వ్యాపారం ఒక పెద్ద మాయా ప్రపంచం. ఈ గ్రానైట్ వ్యాపారం కరీంనగర్‌తోపాటు, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో పెద్దఎత్తున జరగుతుంది. ఈ మూడు జిల్లాల్లో అనేక సార్లు ఎంక్వౌరీలు జరిగాయి. కాని రాయల్టి వసూలు చేసింది లేదు. మొత్తం ఈ వ్యవస్థలో పూర్తిస్థాయి ఎంక్వరీలు చేపడితే ప్రభుత్వానికి వేల కోట్లు చేరుతాయని చెప్పడంలో సందేహం లేదు. ఉమ్మడి కరీంనగర్‌లో గతంలో గోదావరి నది మీద జరిగే అక్రమ వ్యాపారంపై పెద్దఎత్తున నేటి దాత్రి స్టోరీలు రాసింది. ఇసుక వ్యాపారం మొదలు పెట్టినప్పుడు చిన్న స్థాయి వ్యక్తులంతా డాన్‌లుగా మారిన సందర్భాలున్నాయి. అలాంటి వారిలో ఒక డీలర్‌గా పనిచేసిన వ్యక్తి , ఇసుక వ్యాపారంచేసి డాన్ శ్రీను అనేంత పేరు సంపాదించుకున్నాడు. అలా అదికారులు అతనికి సహకరించారు. ఈపదేళ్ల కాలంలో వందలకోట్ల రూపాయలు ఆ వ్యక్తి సంపాదించాడు. ప్రభుత్వానికి చెల్లించాల్సిన రాయల్టీ కోట్లలో ఎగ్గొట్టాడు. ఈ విషయం అధికారులందికీ తెలుసు. దానిపై విచారణ కూడా జరిగింది. కాని రాయల్టీ వసూలు చేసిన దిక్కులేదు. ఇలా ఇసుక వ్యాపారులు ఎంతో మంది ప్రభుత్వానికి చెల్లించాల్సిన రాయల్టీ వందల కోట్లలో వుంటుంది. ఇసుక వ్యాపారం చేస్తున్న వ్యాపారులపై గతంలో అనేకసార్లు విజిలెన్స్ ఎంక్వౌరీ జరిగింది. రిపోర్టులు కూడా సమర్పించారు. కాని ఏం జరిగింది? ఏ ఒక్కరి మీద కూడా కేసు నమోదు జరగలేదు. వారికి శిక్షపడింది లేదు. అలా ఇసుక వ్యాపారం సాగిస్తున్న వారిపై వున్న రాయల్టీ వసూలుకు ఇప్పటికైనా పూనుకుంటే కొన్ని వందల కోట్లు వసూలుచేయొచ్చు.అది ఆ ఒక్క ఉమ్మడి కరీంనగర్ జిల్లా విషయమే. కాని కరీంనగర్‌తోపాటు, ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్లగొండ, మహబూబ్ నగర్‌లో పెద్దఎత్తున ఇసుక వ్యాపారం సాగుతుంది. భూపాల పల్లి నుంచి పెద్దఎత్తున ఇసుక తరిలిపోతుంది. ఖమ్మం నుంచి నుంచి కూడా ఇసుక పెద్దఎత్తునరవాణ జరగుతుంది. నల్గొండ ఉమ్మడి జిల్లాలో కూడా ఇసుక వ్యాపారులకు కోట్లు కుమ్మరిస్తుంది. ఇవే కాకుండా తెలంగాణ వ్యాప్తంగా ఇసుక వ్యాపారం సాగని ప్రాంతం లేదు. కాని ఎంత ఇసుక తరలి వెళ్తోంది. ఎంత ప్రభుత్వానికి రాయల్టీ వెళ్తోందనేది లెక్కలు తీస్తే అసలు నిజం బైట పడుతుంది. తెలంగాణలో జరిగే మొత్తం ఇసుక వ్యాపారాల మీద ఏక కాలంలో విజిలెన్స్ ఎంక్వౌరీలు వేసి, ఖచ్చితంగా చర్యలు తీసుకుంటే అదికారుల నుంచి మొదలు, వ్యాపారుల దాకా తిన్న అవినీతి సొమ్ము మొత్తం కక్కించొచ్చు. ఇక మరో కుంభకోణాలు అనేకం వెలుగులోకి వచ్చిన శాఖలో రిజిస్ట్రేషన్ శాఖలో బైట పట్టాయి. ఈ శాఖలో అవినీతి అనేది కింది స్థాయి నుంచి పై స్థాయిదాకా వుంటుంది. ఇది అందిరికీ తెలిసిందే. అయినా చర్యలు తీసుకునేవారు ఎవరు? ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో గతంలో బైట పడిన బాగోతాలు అన్నీ ఇన్ని కావు. ఏకంగా రిజిస్ట్రేషన్ స్టాంపుల తయారీ వెలుగులోకి వచ్చింది. అది అప్పట్లో పెద్ద సంచనలమైంది. కాని ఏం జరిగింది. అదికారుల మీద చర్యలు తీసుకున్నది లేదు. ఇలా తెలంగాణలోని అనేక రిజిస్ట్రేషన్ కార్యాల యాల్లో జరిగిన అవినీతిపై అనేక విజిలెన్స్ ఎంక్వౌరీలు జరిగాయి. ఇక్కడ ప్రత్యేకత ఏమిటంటే? ఎక్కడైతే అవినీతి జరిగిందన్న ఆరోపణలు వచ్చాయో? అక్కడ విజిలెన్స్ ఎంక్వౌరీ చేసేది కూడా ఆరోపణలు ఎదుర్కొంటున్న అదికారే కావడం విశేషం. ఇలాంటి ఎంక్వౌరీలు ఎక్కడైనా జరుతాయా? ఏ అధికారి మీద ఆరోపణలు వస్తే అదే అదికారి చేత ఎంక్వైరీ చేయించడం అంటేనే ఆ ఎంక్వౌరికీ ఎంత నిజాయితీ వుంటుందో,ఎంత పకడ్భందీగా సాగుతుందో అర్దం చేసుకోవచ్చు. ఇలా జరిగిన అనేక విజిలెన్స్ ఎంక్వౌరీలు బుట్టలకే చేరాయి. విచిత్రమేమిటంటే ఆరోపణలు ఎదుర్కొన్న అదికారే, తన కార్యాలయంలో విజిలెన్స్ ఎంక్వౌరీ చేపట్టడమనేంత గొప్ప విచారణ ప్రపంచంలో కూడా ఎక్కడా జరక్కపోయి వుండొచ్చు. ఇక వైద్య శాఖలో కూడా జరిగిన అవినీతి అంతా ఇంతా కాదు. అన్ని జిల్లాల్లోనూ ఇదే పరిస్థితి. ముఖ్యంగా డిహెచ్‌గా పనిచేసిన గడల శ్రీనివాస్‌పై విజిలెన్స్ ఎంక్వౌరీ జరిగింది. పెద్దఎత్తున అవినీతి జరిగిందని తేలింది. కరోనాసమయంలో కేంద్రంనుంచి వచ్చిన నిధులను కూడా వదల్లేదని తేలింది. ఆఖరుకు ఆసుపత్రులకు వేసే సున్నాల సొమ్ముకూడా మింగిండన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. అయినా ఆయనపై చర్యలు తీసుకోలేదు. పైగా ఆయన ఉద్యోగంలో వుండగానే రాజకీయ నాయకుడి అవతారం ఎత్తాడు. గత ఎన్నికల్లో పోటీ చేయాలని చూశాడు. ప్రజా ప్రభుత్వం రాగానే వాలెంటరీ రిటైర్‌మెంట్ తీసుకొనివిదేశాలు చెక్కేశాడు. ఇవి కొన్ని మచ్చుకు మాత్రమే తవ్వితే కొన్ని వందలు ఎంక్వౌరీలు బైట పడతాయి. ఒక ఉద్యోగిగా గడల ఎన్ని కోట్లయినా ఖర్చు చేస్తా, టికెట్ ఇస్తే అని ఓ రాజకీయ పార్టీతో బేరం కూడా అప్పట్లో పెద్ద సంచలనం కలిగించింది. ఆయనపై ఎన్ని ఆరోపణలు వచ్చినా, గత ప్రభుత్వం ఎలాంటిచర్యలు తీసుకోలేదు. ఆయన కూడా ఖమ్మం జిల్లా నుంచి గత ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనేక ప్రయత్నాలు చేశాడు. కాని కుదలేదు. ఇలా ఈ శాఖలే కాదు, దేవాదాయ శాఖలో జరిగిన అవినీతి, ఎంక్వౌరీలకు లెక్కలేదు. వాటికి మోక్షం జరిగింది లేదు. అధికారు లకు శిక్ష పడిందిలేదు. వ్యాపారుల నుంచి వసూలు చేసింది లేదు. అంతా మాయా...ఎంక్వౌరీ మరో పెద్ద మాయ.




మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999